ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
శనివారం 19 అక్టోబరు 2024 | 5



భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు : కలెక్టర్ 8
జీజియూలో జనవరి 8న ప్రపంచ తెలుగు మహాసభలు 7



తాడిపర్రు గ్రామంలో ఇరుసామాజిక వర్గాల ప్రజలకు సూచనలు చేస్తున్న తహశీల్దార్

వాన జల్లు పడతా ఉంటే..

రాజమహేంద్రవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు 78.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా సరాసరి వర్షపాతం 4.1 మిల్లీ మీటర్లు. బిక్కవోలు మండ లంలో అత్యధికంగా 29.4 మిల్లీమీటర్లు నమోదైంది. రాజానగరం 14.2, అనపర్తి 8.4, పెరవలి 8, నిడదవోలు 5.8,ఉండ్రాజవరం 4.8,చాగల్లులో 2.4, రంగంపేట 2.2, రాజమహేంద్ర వరం అర్బన్ 1.2, కోరుకొండలో 1, కడి య ం 0.8, రాజమహేంద్రవరం రూరల్ 0.4, గోక వరం 0.2 మిల్లీమీటర్లు నమోదైంది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు రోడ్లు ఛిద్రంగా మారాయి. మరో తుపాన్ ఉందన్న అధికారుల హెచ్చరికలతో రైతాంగం భయపడుతున్నారు. కొవ్వూరులో చిరుజల్లులు పడ్డాయి. దేవరపల్లి, నల్లజర్ల, తాళ్లపూడి, గోపాలపురం, సీతానగరం మండలాల్లో వర్ష పాతం నమోదు కాలేదు. గత మూడో రోజులు ఏదో ఒక చోట వర్షాలు పడుతూనే ఉన్నాయి. దీంతో కోతలు ఆలస్య మవుతున్నాయి. మరో వైపు కోతలు పూర్తయిన పంట అక్కడక్కడా కళ్లాలపైనే ఉంది. ఎటు నుంచి ఏ ప్రమాదం ముంచుకొ స్తుందోనని భయపడుతున్నారు.



సభ్యత్వ నమోదులో 4వ స్థానం : ఎంపీ

సభ్యత్వ నమోదుపై సభను ప్రారంభిస్తున్న ఎంపీ పురందేశ్వరి

తూర్పున సభత్వాల నమోదులో రికార్డు సృష్టించారు.. రాష్ట్రంలో జిల్లాది 4వ స్థానం.. అభినందనీయమన్నారు. తెలంగాణ కంటే ఏపీలోనే బీజేపీ సభ్యత్వ నమోదు పెరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 10 కోట్ల సభ్యత్వాల లక్ష్యం చేరుకుంటామన్నారు.

- వివరాలు 7లో

తీరిన తాడిపర్రు విగ్రహ వివాదం

నిడదవోలు,అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి) : రెండు సామాజిక వర్గాల మధ్య రెండేళ్లుగా నెలకొన్న విగ్రహ ఏర్పాటు వివాదాన్ని పోలీస్,రెవెన్యూ అధికారులు శుక్రవారం సానుకూలంగా పరిష్కరించి ఒక కొలిక్కి తెచ్చారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో రెండేళ్ల కిందట సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే విగ్రహావిష్కరణ సమయంలో ఇరువర్గాల మధ్య వివాదం జరిగింది. దీంతో నాటి నుంచి సమ స్యగానే ఉంది. ఇదిలా ఉండగా కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత గురువారం ఇరు వర్గాల నుంచి కొంతమంది సభ్యులతో పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్,ఎస్ఐ జి.శ్రీనివాసరావు ఇరు వర్గాలు, కమిటీ సభ్యులతో చర్చించారు. ఇప్పు డు ఉన్న ప్రదేశం నుంచి ఆరు అడుగులు పక్కకు విగ్రహం నిర్మించుకోవడానికి ఇరు వర్గాల అంగీకారాన్ని సర్పంచ్ సమక్షంలో తీర్మానించారు. సమస్య పరిష్కారం కావడంతో విగ్రహ శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పనులు చేసుకోవాలన్నారు. సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 20 మందికి రూ.93 వేల జరిమానా

రాజమహేంద్రవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.నరసింహకిషోర్ హెచ్చరించారు. జిల్లాలో రహదారుల ప్రమాదాల నివారణలో భాగంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం తనిఖీలు చేశారు. జిల్లాలో ప్రతి రోజు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో శుక్రవారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 20 మందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు.ఇందులో 18మందికి ఒక్కొక్కరికి రూ.5 వేలు, ఇద్దరికి రూ.1500 చొప్పున రూ.93 వేలు జరిమానా విధించినట్టు తెలిపారు. జిల్లాలో నెల వ్యవధిలో బహిరంగ ప్రదేశాల్లో మందు తాగి హల్‌చల్ చేస్తున్న 172 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.



అప్పు చేసి లారీ కొని.. తీర్చలేక ఆత్మహత్య

గోపాలపురం,అక్టోబరు 18 : కష్టపడాలి..బాగా సంపాదించాలి..అదే ఆ యువకుడి లక్ష్యం.. అయితే అనుకున్నది కలిసి రాలేదు.. అప్పులు పెరిగాయి.. దీంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కే.సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. గోపా లపురం బీసీ కాలనీకి చెందిన షేక్ షకీర్(29) రెండు నెలల కిందట ఫైనాన్స్ ద్వారా మార్కెట్ లారీని కొనుగోలు చేశాడు. ఆ లారీ సక్రమంగా తిరగకపోవడంతో ఫైనాన్స్ కట్టలేకపోయేవాడు. మరోవైపు కుటుంబ బాధ్యత వెరసి బాగా నలిగిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక శుక్రవారం తన ఇంటి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి లోపల తాళం వేసుకున్నాడు. కుటుంబీకులు కాసేపటికి గమనించి ఇంటి కిటికీ నుంచి చూడగా చీరకు వేలాడుతూ విగత జీవిగా కనిపించాడు. స్థానికుల సాయంతో కిందికి దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

సత్యదేవుడి దీక్షకు వేళాయె 7
అస్సాగో పరిశ్రమకు వ్యతిరేకంగా దీక్ష
ఫ్రిడ్జ్ శుభ్రం చేస్తుండగా షాక్ వేర్వేరు చోట్ల ఇద్దరి మృతి



బ్యారేజ్ గేట్లు తూట్లు!

నిర్వహణ లేదు.. నిర్లక్ష్యమే!

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

బ్యారేజీ గేట్లు భద్రమేనా..? అంటే కాస్త ఆలోచించాల్సిందే.. ఎందుకంటే ఆ గేట్లను పట్టించుకునే ఎన్నో ఏళ్లయింది.. ప్రస్తుతం బ్యారేజీ పరిస్థితి చూస్తే.. కనీసం గ్రీజు పెట్టే నాథులు ఉండరు..ఎక్కడైనా ఇబ్బంది వస్తే తప్ప పట్టించుకోరు.ఎంతో ప్రాధాన్యత ఉన్న కాటన్ బ్యారేజీ నిర్లక్ష్యానికి గురైంది. రెండు నెలల కిందట తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయిన విషయం విదితమే.. అయినా ధవళేశ్వరం బ్యారేజీ గేట్లను పట్టించుకోరు.

10.5 లక్షల ఎకరాలకు నీరు..

గోదావరి జిల్లాలు ఇంత సస్యశ్యామలంగా ఉన్నాయంటే కారణం ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ కారణం.ఆ బ్యారేజీ మొదట 1852లో నిర్మించారు.తర్వాత 1862-67 మధ్యలో కొద్దిగా ఎత్తు చేశారు. 1897-99లో సిమెంట్, కాంక్రీట్ నిర్మాణంతో 9 అంగుళాలు పెంచారు. 1936లో మూడు అడుగులు పెంచారు. 1970లో కొత్తగా బ్యారేజీ పనులు ఆరంభించి 1982లో పూర్తి చేశారు. దానికి కాటన్ బ్యారేజి అని పేరు పెట్టారు. బ్యారేజీ రాక ముందు గోదావరి నీరంతా సముద్రంలోకి పోయేది. పొలాలన్నీ బీళ్లుగా ఉండేవి. గోదావరిపై ధవళేశ్వరం విజ్జేశ్వరం మధ్య 7 కిలో మీటర్ల పొడవున బ్యారేజి నిర్మించడంతో లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చింది. దీంతో గోదావరి జిల్లాల కరువు తీరింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో తూర్పుగోదావరి, కాకినాడ,అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని 10.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు బ్యారేజీ వల్లే సాగునీరందుతుంది. 2 కోట్ల మంది ప్రజల అవసరాలను తీరుస్తోంది. అయినా ధవళేశ్వరం బ్యారేజీని గత పాలకులు పట్టించుకోలేదు. దీంతో ముప్పు పొంచి ఉంది.

వరదొస్తే తట్టుకునేనా?

భద్రాచలం తర్వాత ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఎందు కంటే ఇక్కడి నుంచే అఖండ గోదావరి పాయలుగా ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల నుంచి ఎంత వరదొచ్చినా దిగువన ఈ బ్యారేజీని తాకి 175 గేట్ల ద్వారా అంబేడ్కర్ కోనసీమ జిల్లా గుండా సము ద్రంలోకి పోతుంది.ప్రతి ఏటా వేలాది క్యూసెక్కుల నీరు ఈ బ్యారేజి గుండా వెళుతుంది.ప్రతి ఏడాది లక్షలాది క్యూసెక్కుల వరద ఈ బ్యారేజీ నుంచి దిగువకు వెళుతోంది.

రూ.150 కోట్లతో ప్రతిపాదనలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్యారేజీని డ్యామ్ రిహేబిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం (డ్రిప్)లో పెట్టారు.దీంతో ఇటీవల ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ నుంచి ఓ అధికారి ఢిల్లీ వెళ్లి ప్రతిపాదనలు ఇచ్చివచ్చారు. కొద్ది నెలల్లోనే ఈ పథకానికి అనుమతి వచ్చే అవ కాశం ఉంది.మొత్తం రూ.150 కోట్లతో ప్రతిపా దనలు పంపారు. ఇందులో గేట్ల మరమ్మతులు, గేట్లు రీప్లేస్‌మెంట్ వంటి వాటికి రూ.110 కోట్లు అంచ నా వేశారు.ఎలక్ట్రికల్, కేబుల్, కంట్రోలు ప్యానల్‌కు సుమారు రూ.9.5 కోట్లు అంచనా వేశారు. రోడ్ల మరమ్మతులకు రూ.4 కోట్లు,సివిల్ వర్క్సుకు రూ.18 కోట్లు, భవన నిర్మాణానికి రూ.3 కోట్లు అంచనా వేశారు.పథకానికి త్వరగా ఆమో దం లభిస్తే బ్యారే జీకి పూర్వవైభవం వస్తుంది.

ఫస్ట్ వార్నింగ్ సుమారు 11 లక్షల క్యూసెక్కుల వరదకే బ్యారేజి వద్ద ఒత్తిడి పెరుగుతుంది. థర్డ్ వార్నింగ్ దాటిన సందర్భాల్లో ఏటిగట్ల కంటే బ్యా రేజీకే ఎక్కువ ప్రమాదం ఉంటుంది. బ్యారేజి ఏ మాత్రం దెబ్బతిన్నా ఏటిగట్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.అయినా గత ప్రభు త్వానికి కనీ స బాధ్యత లేకుండాపోయింది. గోదావరి బ్యారేజి,గోదావరి గట్లు, ఇరిగేషన్ భవనాలను పట్టించుకోలేదు.దీంతో బ్యారేజీ మనుగడకు ముప్పు దాపురించింది. బ్యారేజీనినిర్లక్ష్యం చేస్తే ఎంత నష్టం జరుగుతుందో అర్థం చేసుకోని స్థితిలో పాలకులుంటే పరిస్థితి ఏంటనేది ఆందోళన కలిగిస్తోంది.



- కాటన్ బ్యారేజీపై చిన్నచూపు
- ఐదేళ్లూ పట్టించుకోని వైసీపీ
- 2022లో సీడబ్ల్యూసీ పరిశీలన
- ప్రపంచ బ్యాంక్ బృందం తనిఖీ
- 117 గేట్లు మార్చాలని సూచన
- రూ.150 కోట్లతో ప్రతిపాదనలు
- అయినా కదలని తీరు
- తరచూ గేట్లు మొరాయింపు
- పొంచి ఉన్న ముప్పు
- కూటమి చూడాలని డిమాండ్

గేట్లన్నీ మార్చాల్సిందే..

ధవళేశ్వరం నుంచి విజ్జేశ్వరం వరకూ 7 కిలో మీటర్ల పొడవునా ఈ బ్యారేజీకి 175 ఫ్లడ్ గేట్లు, 22 స్లూయిజ్‌లు కలసి మొత్తం 197 ఉన్నా యి. ఇప్పటికే చాలా గేట్లు నిర్వహణ కష్టమవు తోంది. ఆపరేట్ చేసే సమయంలో అవి మొరాయి స్తున్నాయి. ఢిల్లీలోని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యుసీ) 2022లో స్వయంగా పరిశీలించి బ్యారేజీకి తక్షణం మరమ్మతులు చేయకపోతే సమస్య ఉత్పన్నమవుతుందని అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.కానీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు.ఈ ఏడాది జనవరి 11,12 తేదీల్లో ప్రపంచ బ్యాంక్ నిపుణుల బృందం బ్యారేజిని పరిశీలించి మొత్తం 117 గేట్లను మార్చి కొత్తవి అమర్చాలని సూచించింది. రూ.150 కోట్ల వరకూ నిధులిచ్చేందుకు ముందుకొచ్చింది. అయినా అప్పటి వైసీపీ ప్రభుత్వంలో కదలికలేదు. దీనిపై అధికా రులు ప్రతిపాదనలు సిద్ధం చేసినా గత పాలకులు పక్కన పెట్టేశారు.బ్యారేజీకి ఏదైనా అయితే ఉభయగోదావరి జిల్లాలు బీడువారతాయి. అయినా గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం లోనైనా కదలిక రావాలని ఉభయగోదా వరి జిల్లా ల ప్రజానీకం డిమాండ్ చేస్తున్నారు.



వాడపల్లి ర్యాంపులో తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి,ఆర్‌డీవో రాణి సుస్మిత

సాంకేతిక ఇబ్బందులు అధిగమించండి

- ఇసుక ఇబ్బందులు తీర్చండి
- అదనపు వసూళ్లపై చర్యలే
- కలెక్టర్ ప్రశాంతి హెచ్చరిక

రాజమహేంద్రవరం సిటీ/కొవ్వూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇసుక సరఫరాలో సాంకేతిక సమస్యలను అధిగమించాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. ఇసుక కష్టమని రీచ్‌ల్లో పరిస్థితిని, బుకింగ్ విధానంలో లోపాలను వివరిస్తూ ఆంధ్రజ్యోతి గురువారం ప్రచురించిన కథనంపై కలెక్టర్ స్పందించారు. కొవ్వూరు మండలం వాడపల్లి ఇసుక ర్యాంపును శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ర్యాంపులో రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు డిమాండ్‌కు సరిపడా ఇసుక తవ్వకాలు చేపట్టాలని బోట్స్‌మెన్ సొసైటీ నాయకులకు సూచించారు.ఆన్‌లైన్ లో ఇసుక బుక్‌చేసుకున్న వినియోగదారుల నుంచి అదనంగా డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బోట్స్‌మెన్ సొసైటీల పెండింగ్ బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆన్‌లైన్‌లో బుకింగ్‌లో సాంకేతిక పరమైన సమస్యల వల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వినియోగదారుడికి ఇసుక అందుబాటులో ఉంచాలన్నారు.సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ ప నులకు వినియోగించాలన్నారు. బోట్స్‌మెన్ సొసైటీలకు ఇసుక లోడింగ్ చార్జీల బిల్లులు వెంటనే చెల్లింపులు జరపాలన్నారు.

చివరికి వర్రీయే!



కోతలకు కష్టకాలమే!

(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఖరీఫ్ కోతలకు వరుణుడు ఆటంకంగా మారాడు. ధాన్యం తడిచిపోతుందనే ఆందోళనతో జిల్లా యంత్రాంగం వర్షాలు తగ్గే వరకూ కోతలు ఆపేయాలని సూచించిన సంగతి తెలిసిందే. రైతులు అదే చేస్తున్నారు. ఇటీవల ఒక తుఫాన్ గండం తప్పింది.మళ్లీ 21న బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫాన్‌గా మారే అవకాశం ఉందని వాతా వరణ హెచ్చరించడంతో బెంబేలెత్తిపోతున్నారు. జిల్లాలో కూడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న హెచ్చరికతో కోతలపై డైలమా నెలకొంది.జిల్లాలో మొత్తం 71,650 హెక్టార్లలో వరి కోత దశలో ఉంది. ఎక్కువగా సన్న రకాలే ఉన్నాయి.ఈసారి దిగుబడి కూడా బాగా ఉన్నట్టు అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఎకరాకు రూ.35 నుంచి 40 బస్తాల దిగు బడి ఉండొచ్చని చెబుతున్నారు. 21వ తేదీన వచ్చే తుఫా న్ ప్రభావం లేకపోతే చాలా వరకూ రైతాంగం గట్టెక్కి నట్టే. భారీ వర్షాలు, గాలులు ఉంటే నష్టం తప్పదు. జిల్లాలో 5 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి ఉంటుందని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసింది. అందులో 2.30 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు లక్ష్యం నిర్ణయించు కుంది.ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కొవ్వూరు మండలంలో ఒక కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సరిగ్గా కోతలు ఆరంభించే సమయంలో వర్షాలు పడ్డాయి. అంతకు ముందే 480 హెక్టార్లలో కోతలు పూర్తి చేశారు. ఆ ధాన్యం కూడా అమ్మేసినట్టు చెబుతున్నారు.గత వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కూడా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు ఏమిల్లు దగ్గరైనా అమ్ము కునే లా నిర్ణయించింది. ఇప్పటికే 226 రైతు సేవా కేంద్రా ల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసింది. ఆయా కేంద్రాల్లో ఏ-గ్రేడ్ రకం ధాన్యం క్వింటా రూ.2320, సాధారణ రకం క్వింటా రూ.2,300లకు కొనుగోలు చేస్తున్నారు.

- తుఫాన్ హెచ్చరికలతో బెంబేలు
- మరో వైపు అక్కడక్కడా వానలు
- ముందుకు సాగని కోతలు
- జిల్లాలో 71,650 హెక్టార్లలో సాగు
- 5 లక్షల టన్నుల దిగుబడి
- 2.30 లక్షల టన్నులే సేకరణ
- 226 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు

నల్లజర్లలో కొనుగోలు కేంద్రాలేవీ!

నల్లజర్ల,అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నల్లజర్ల మండలంలో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుచుకోలేదు. తుఫాన్ హెచ్చరికలతో రైతులు లబోదిబోమంటున్నారు. మెట్ట మండలాల్లో ఇప్పటికే ధాన్యం మాసూళ్లు చేసి.. రబీ పంటగా దాళ్వా, మొక్కజొన్న వేసేందుకు సిద్ధం అవుతున్నారు. అయితే ఇప్పటికీ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల జాడ కానరావడం లేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చేసేది లేక రైతులు అయినకాడికి దళారులకే ధాన్యం విక్రయిస్తున్నారు.ఈ ఏడాది ధాన్యం కమన్ రకం 17 శాతం తేమశాతం ఉంటే బస్తా(75 కేజీలు)రూ.1725 కొనుగోలు చేస్తారని ప్రకటించారు.గ్రేడ్ ఏ రకం రూ.1740 కొనుగోలు చేస్తామన్నారు.అయితే కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల రైతులు ధాన్యం ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారు. దళారులు సిండికేట్‌గా మారి మద్దతు ధరను తగ్గించి 75 కేజీల బస్తా రూ.1390 నుంచి రూ.1400 చెల్లిస్తున్నారు. దీంతో బస్తాకు రూ.325 కోల్పోతున్నారు. ఎకరానికి 35 బస్తాలు పండితే ఆ రైతు రూ.11,375 నష్టపోతున్నాడు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.



పెరవలిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి దుర్గేష్

వైసీపీ విధానాలతో ఖజానా ఖాళీ : దుర్గేష్

పెరవలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గత పాలకుల తప్పుడు విధానాలు వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యిందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెరవలి, కొత్తపల్లి, ఖండవల్లి శివారు గవర్లపాలెం, ముక్కామల,పి.వేమవరం, కడింపాడు, మల్లేశ్వరం, అన్నవరప్పాడు గ్రామాల్లో సిమెంటు రోడ్లకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రోడ్లపై ఎక్కడా తట్టమట్టి వేయలేదని విమర్శించారు. పెరవలి మండలంలో రూ.1.34 కోట్లతో 12 సీసీ రోడ్లు వేస్తున్నట్టు తెలిపారు. కొవ్వూరు డివిజన్‌లో 11ఆర్అండ్‌బీ రోడ్ల మరమ్మతుల నిమిత్తం టెండర్లు పిలిచామన్నారు. కొత్తపల్లి అగ్రహారంలో కాన్వాయ్ వెళ్లే పరిస్థితి లేకపోవడంతో కార్యకర్తల కోరిక మేరకు బుల్లెట్ డ్రైవ్ చేసుకుంటూ వెళ్లి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అతికాల శ్రీను, పిప్పర రవి, బొడ్డు రామాంజనేయులు,సలాది కృష్ణమూర్తి, భద్రయ్య పాల్గొన్నారు.

టీడీపీ మీటింగ్‌కు నాయకులు

గోపాలపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం శాసనసభ పక్ష సమావేశం జరిగింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయా నాయకులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎదురైన సమస్యలు, పరిష్కారాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు తదితరులు హాజరయ్యారు.











గిరిజనుల వారధి..

శబరి బ్రిడ్జికి 20 ఏళ్లు!

చంద్రబాబు హయాంలో నిర్మాణం

(కూనవరం - ఆంధ్రజ్యోతి)

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఆ బ్రిడ్జి కోసం ఎందరో గిరిజనులు కలలు కన్నారు. తమకు వైద్య సేవలందక ఎందరో ఇబ్బందిపడ్డారు. మరికొంతమంది శబరి నదిపై వంతెన లేక వైద్య సేవలందక మృత్యువాత పడిన వారూ ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని ఖమ్మం జిల్లాలో వీఆర్‌పురం చివరి మండలం. కూనవరం రాగానే మధ్యలో శబరి నది ఉండడంతో వీఆర్‌పురం మండలవాసులకు రాకపోకలు స్తంభించేవి. పగటిపూట పడవ నడిపిన రాత్రి పూట పడవ సదుపాయం లేకపోవడంతో ఖమ్మం, భద్రాచలం ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవాళ్ల స్వగ్రామం చేరుకోలేక కూనవరంలోనే రాత్రంతా ఉండవలసి వచ్చేది. తమ కష్టాలు చూసిన అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2000 సంవత్సరంలో శబరి బ్రిడ్జికి మోక్షం కలిగించారు. శబరి బ్రిడ్జికి ప్రత్యేక నిధులు కేటాయించారు. దీంతో శబరి బ్రిడ్జి పనులు వేగవంతంగా జరిగాయి. తర్వాత 2004లో అప్పటి రోడ్ల భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు శబరి బ్రిడ్జిని ప్రారంభించారు. దీంతో వీఆర్ పురం వాసులకు బాహ్య ప్రపంచానికి మార్గాలు ఏర్పడ్డాయి. అంతేకాక విద్యార్థుల చదువుకు, రోగులకు వైద్యం అందేలా శబరి బ్రిడ్జి ఎంతగానో దోహదపడుతోంది. గోదావరి వరదల్లో రెండుసార్లు బ్రిడ్జి పూర్తిగా మునిగినప్పటికీ పటిష్టంగానే ఉంది. అంతేకాకుండా వీఆర్‌పురం మండలవాసులు భద్రాచలం నుంచి నిత్యావసర వస్తువులు తెచ్చుకోవాలన్నా, ఎవరికైనా వైద్యం కావాలన్నా ప్రతీ వరదల సమయంలో అన్ని వేళలా ఉపయోగపడుతోంది. ఈ బ్రిడ్జి 2024 నాటికి 20 ఏళ్లు పూర్తిచేసుకుని ప్రజలకు రెండు దశాబ్దాలుగా సేవలందిస్తూనే ఉంది.



పరవశించి పోయేలా..

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం - దెబ్బగూడెం మార్గంమధ్యలో శుక్రవారం సాయంత్రం కనువిందు చేసిన దృశ్యం - మోతుగూడెం



బొమ్మల పెళ్లి జరుపుతున్న దృశ్యం

కనుల పండువగా బొమ్మల పెళ్లి

పిఠాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నిజజీవితంలో జరిగే వివాహాన్ని తలపించేలా బొమ్మల పెళ్లి జరిగింది. ఈ పెళ్లిని తిలకించేందుకు మహిళలు, భక్తులు భారీగా తరలివచ్చారు. కాకినాడ జిల్లా పిఠాపురంలోని శిష్టికరణాల వీధిలో ఉన్న పుర్తుతికా అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా బొమ్మల పెళ్లి నిర్వహించడం ఆనవాయితీ. ప్రాచీన సంప్రదాయాలను కొనసాగించి అందరికీ తెలియచెప్పడంతోపాటు ఇలా పెళ్లి చేస్తే అందరికి మంచి జరుగుతుందన్న నమ్మకంతో ఈ వివాహ మహోత్సవాన్ని ఏటా మాదిరిగానే శుక్రవారం రాత్రి కనులపండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా పెండ్లికుమార్తెను నార్ల మహంతి సూరిబాబు, సుబ్బలక్ష్మి దంపతులు, పెండ్లి కుమారుడిని పడాల కుటుంబ సభ్యులు ప్రదర్శనగా వివాహ వేదిక వద్దకు తీసుకువచ్చారు. అనంతరం పెండ్లి కుమార్తె, కుమారుడికి దగ్గరుండి ఏలూరి సూర్యనారాయణ, నాగరత్నం దంపతులు వివాహక్రతువును జరిపించారు. పెళ్లికుమారుడి కాళ్లు కడిగి కన్యాదానం చేయడం, పెండ్లికుమారుడు, కుమార్తెల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచి ముహూర్తానికి పెళ్లి జరిపించడం, సూత్రధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలను అర్చకులు నిర్వహింపచేశారు. పెళ్లి అనంతరం విందు కూడా ఏర్పాటు చేశారు. ఆదివారం శ్రీపుష్ప యాగం నిర్వహించనున్నారు.





పులసకు బైబై!

పుస్తెలమ్మి అయినా పులస పులుసు తినాలనేది సామెత. గోదారోళ్ల కాస్త ఎటకారం ఎక్కువ.. అందుకే అలా చెబుతారని అనుకోవచ్చుగాని, వాటి ధరలు చూస్తే ఇది నిజమేనని నమ్మక తప్పదు. ఒకటో రెండో దొరికినా కిలో నుంచి రెండు కిలోలలోపు పులస ధర రూ.17 వేల నుంచి 25 వేల వరకు పలుకుతోంది. ప్రస్తుతం పులసల సీజన్ చివరికి వచ్చేసింది. అయినా గోదావరి పరీవాహక ప్రాంతంలో ఈసారి పదుల సంఖ్యలోనే పులసలు దొరికాయి. దశాబ్దం కిందట వందల సంఖ్యలో పులసల వేట సాగేది. గోదావరికి వరద నీరు (ఎర్ర నీరు) తగిలినపుడు ఇతర దేశాల నుంచి బంగాళాఖాతం సముద్రంలోకి వచ్చిన ఈ చేపలు గోదావరిలోకి చేరి ఏటికి ఎదురీదుతాయి. ఆ సమయంలోనే జాలర్లకు చిక్కుతాయి. ఈ పులసకు ఎందుకింత క్రేజు అంటే చేప రుచికన్నా పులుసు రుచి కోసమే పులసప్రియులు ఎగబడతారు. ఇప్పుడు వాటి అడ్రస్ గల్లంతైంది. దాదాపుగా ఇటువైపు రావడం మానేశాయి. ఎందుకు ఇలా మోహం చాటేశాయి...? ఏంటి కథ..?!





- ఏకంగా మూడు నెలలు వరదలు
- ఉప్పొంగినా జాడ లేని పులసలు
- అక్కడక్కడా దొరికినా ధర వేలల్లోనే
- ఒడిశా విలసలే చెలామణి
- మత్స్యకారులకూ తీవ్ర నిరాశే

(మండపేట- ఆంధ్రజ్యోతి)

ఏటా గోదావరికి వరదలు వచ్చే సమయంలో పులసల జాడ మొదలవుతుంది. సుమారుగా జూలై, ఆగస్టులో రెండు నెలలు ఈ రకం చేపలు దొరకడం జరిగేది. దీన్నే పులసల సీజన్‌గా పరిగణించేవారు. కానీ ఈసారి నుంచి గోదావరికి వరదనీటి తాకిడి అక్టోబరు వరకు కొనసాగడంతో సీజన్ ఇప్పటిదాకా కొనసాగింది. అఖండ గోదావరిలోకి ఎర్రనీరు ముంచెత్తినప్పుడు ఈ అధిక జలాలను ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దిగువకు సముద్రంలోకి విడిచిపెడతారు. సముద్రంలోకి ఈ గోదావరి తీపినీరు కలిసే సమయంలో అక్కడున్న విలస చేపలు గోదావరిలోకి ఎదురీదుతూ వస్తాయి. అలా ఉప్పునీటి నుంచి మంచినీటిలోకి ప్రవేశించడంతో అవి పులసలుగా మారిపోతాయి. రుచికరమైన చేపలుగా మారడానికి కారణం ఉప్పునీటి నుంచి తీపి నీటిలోకి రావడమే. రోజులు గడుస్తున్న కొద్దీ వీటి శరీరం మార్పు చెందుతూ ఉంటుంది. ఈ చేపలు ఎక్కువగా గోదావరిలో గుడ్లను పెట్టేందుకే వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతారు. చేప బరువును బట్టి వాటి సంతానోత్పత్తి జరుగుతుంది. కిలో బరువు ఉన్న ఆడ చేప లక్ష గుడ్లను, రెండు కిలో లు ఉండే చేప రెండు లక్షలను పెడుతుంది. సముద్రం నుంచి ధవళేశ్వరం వరకు పులస వలస వెళ్లే సమయంలోనే మత్స్యకారులు గోదావరిలో పులసలు వేట సాగిస్తుంటారు. అది కూడా పులసల వేట కోసం ప్రత్యేకంగా తయారుచేసిన సిల్క్ వలలను మాత్రమే వాడతారు. ఆడచేప సెనతో ఉండడంతో చాలా రుచితోపాటు పులుసు అద్భుతంగా రావడానికి అదే కారణం. కానీ పోతు చేపలకు అంత రుచి రాదు. కానీ మార్కెట్‌లో అన్నీ ఒకటే రకం చేపలుగా విక్రయించేస్తున్నారు. ఈ ఏడాది సీజన్ ముగుస్తున్నప్పటికీ ఇప్పటి దాకా గోదావరిలో దొరికిన పులసలు వేళ్ల మీద లెక్కపెట్టే స్థాయిలోనే లభ్యమయ్యాయి. దాంతో ఎక్కడైనా చేప దొరికిందంటే కొనుగోలుదారులు వాలిపోతున్నాయి. పాట పెడితే వేలల్లో పాడుకుని సొంతం చేసుకుని ఇతర ప్రాంతాలకు పంపేస్తున్నారు. కానీ స్థానికంగా పులసలు తినే అవ కాశం మాత్రం ఎవరికీ లభించడం లేదు. నిజానికి పులసల సీజన్ వస్తే మత్స్యకారులకు కూడా పంట పండినట్టు ఉండేది. ఎంత వెదికినా వాటి జాడలేకపోవడంతో వారు కూడా నిరాశ చెందుతున్నారు. గోదావరిలోను, అటు సముద్రంలోను కలుషిత జలాల వల్ల పులసలు రావడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సాధారణంగా గోదావరిలో పులసల వేట ఇటు ధవళేశ్వరం నుంచి అటు కోనసీమ, యానాం నదీ పరీవాహక ప్రాంతాల వరకు సాగుతుంది. ఇక్కడ లభ్యం అయ్యే పులసలకు మంచి డిమాండ్ ఉంటుంది. రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. కానీ వాటి జాడలేకపోవడంతో పులస రుచి కూడా గత చరిత్రలానే మిగిలిపోయే పరిస్థితి కనిపిస్తోంది. పూర్వం పులసలు జూలై, ఆగస్టు మాసాల్లో మాత్రమే దొరికేవి. ఏటా ఐదు నుంచి ఆరు కోట్ల రూపాయల మేరక వ్యాపారం జరిగేదని చెబుతారు. ఇప్పుడు వరదలు నిన్న మొన్నటి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటికే గోదావరికి వరద నీటి తాకిడి తగులుతూనే ఉంది. దాంతో మూడు నెలలపాటు పులసల వేట సాగించారు. అక్కడక్కడ కిలో, కిలోన్నర చేపలు దొరికాయి. లేదంటే అర కిలో చేపలు ఇప్పటిదాకా దొరుకుతూ వచ్చాయని మత్స్యకారులు తెలిపారు.

ఒడిసా విలసలే చెలామణీ

పులసల జాడ తగ్గిపోయినా, వాటి రుచి చూడాలనే వారి సంఖ్య పెరిగింది. గతంలో ధవళేశ్వరం, ఆత్రేయపురం, బొబ్బర్లంక, కోటిపల్లి, కపిలేశ్వరపురం, పొట్టిలంక తదితర ప్రాంతాల్లో దొరికే పులసలకు మంచి డిమాండ్ ఉంది. తెల్లారేసరికి ఈ చేపల కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చి కొనుగోలుదారులు వాలిపోయేవారు. ఇప్పుడు ఆయా మార్కెట్లలో పులసలు రావడం లేదు. దాంతో ఒడిసాలో విరివిగా దొరికే విలసలను ఇక్కడకు తెచ్చి పులసల పేరుతో విక్రయిస్తున్నారు. ఈ మార్కెట్లలో మాత్రం ఈ రకం చేపలు అమ్మితే మత్స్యకార సంఘం తరఫున పెనాల్టీలు వేస్తారు. దాంతో సమీపంలోనే ఇతర ప్రాంతాల్లో, ధవళేశ్వరం, యానాం ప్రాంతాల్లో ఒడిసా విలసలు విక్రయిస్తున్నారు. కొందరు వ్యాపారులైతే వాటిని విలసలుగానే చెప్పి మరీ విక్రయిస్తున్నారు. ధర కూడా రూ.500 నుంచి రూ.1550లోపే సైజును బట్టి దొరుకుతుండడంతో ఏదొకలే అని వాటినే జనం కొనుగోలు చేస్తున్నారు. ఇప్పుడు వాటి సరఫరా కూడా తగ్గిపోవడంతో మార్కెట్‌లో సీజన్ ముగిసినట్టేనని భావిస్తున్నారు.

చీరమేనుదీ అదే పరిస్థితి..

గోదావరిలో చీరమేను అనే చిరుచేపల సీజన్ నడుస్తోంది. చీరమేను ఆశ్వయుజ మాసంలోనే దొరుకుతుంది. గోదావరి తీరంలో లభ్యమయ్యే ఈ సీరమేనును మత్స్యకారులు గోదావరిలోకి వెళ్లి చీరలతో వేటాడి బిందుల్లో వేసి మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయిస్తారు. శేరులు లెక్కన వీటిని విక్రయిస్తారు. ప్రస్తుతం వీటి ధర అధికంగానే ఉంది. దీపావళి వరకు మాత్రమే చీరమేను లభ్యమవుతుందని మత్స్యకారులు తెలిపారు. యానాం, ఎదుర్లంక, కోటిపల్లి ప్రాంతాల్లో చీరమేను వేట ఎక్కువగా సాగుతుంది. గోదావరి ఒక తెల్లటి తెట్టులాగా కనిపించగానే వేటాడతారు. ఇవి కూడా గోదావరిలో ఎదురీదుకుంటూ ధవళేశ్వరం చేరుకునేసరికి చీరమేను కాస్తా ఇసుక దొందులుగా రూపాంతరం చెందుతుందని మత్స్యకారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇవి దొరకడం కూడా గగనమైపోయిందని వారు వాపోతున్నారు.







చింతూరులో కిక్కాల్ కుసీర్‌ను విక్రయిస్తున్న ఆదివాసీ మహిళ

కిక్కాల్ కుసీర్

ఆ రుచే వేరబ్బ..!

(పచ్చకూర)

చింతూరు, అక్టోబరు 18: కిక్కాల్ కుసీర్ .. చింతూరు ఏజెన్సీలో ఆదివాసీలతోపాటు ఆదివాసేతరులు సైతం ఎంతో ఇష్టంగా తినే ఓ ఆకు కూర ఇది. కుసీర్ అనేది ఆదివాసీ పదం. దీని అర్థం కూర అని. కిక్కాల్ అనేది ఆ ఆకుకూర పేరు. ఇక్కడ జూన్ నుంచి అక్టోబరు వరకు ఈ కూర లభ్యమవుతుంది. బీడు పొలాల్లోనూ, జొన్న, నువ్వు, మినుము, పెసర లాంటి మెట్ట పంట పొలాల్లో ఇది లభ్యమవుతుంది. సహజసిద్ధంగా ఇది మొలుస్తుంది. నాలుగు నుంచి ఎనిమిది ఆకులు వచ్చేంత వరకు వేచి చూసి తర్వాత తెంపుకొని ఈ ప్రాంత వాసులు వండుకొని తింటారు. సహజసిద్ధంగా లభ్యమయ్యే ఈ ఆకుకూరను ఆదివాసీ మహిళలు ఉదయాన్నే తెంపుకొని మార్కెట్‌కు తీసుకొస్తుంటారు. పోగులుగా (కుప్పలుగా) పోసి ఒక్కో పోగును రూ.20కు విక్రయిస్తుంటారు. ఈ కూరను ఇష్టపడేవారంతా పోటీపడి మరీ కొనుగోలు చేయడం పరిపాటి.

- వంటకం ఇలా..

ఒక పాత్రలో తగినంత వంట నూనె వేడి చేసి అందులో వెల్లుల్లిపాయలు, ఎండిమిర్చి, ఉల్లిపాయలు, తాలింపు సామగ్రిని కలిపి వేపుతారు. కొద్దినిమిషాల వ్యవధిలో కడిగి ఆరబెట్టిన ఆకును ఆ తాలింపులో వేసి వంటపాత్ర మూత పెట్టేస్తారు. సుమారు 15 నుంచి 20 నిమిషాల వ్యవధిలో కూర రెడీ అవుతుంది. ఎక్కడ చూసినా వివిధ రకాల ఫెర్టిలైజర్లు, కాంప్లెక్స్ ఎరువులను ఉపయోగించి పంటలను సాగుచేస్తున్న విషయం విదితమే. ఇది మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని తెల్సినా తప్పని పరిస్థితి. ఈ నేపథ్యంలో సహజ సిద్ధంగా లభ్యమయ్యే ఇటువంటి ఆకుకూరలను తీసుకోవడం ఎంతో మేలన్న భావన ఉంది.





రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలను క్రీడాజ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్, రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ... క్రీడల పోటీలు

విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో మెలగాలి

- కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్
- ఉత్సాహంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు
- వివిధ జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు హాజరు

కాకినాడ అర్బన్, అక్టోబరు 18: విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో మెలగాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. కాకినాడ వివేకానంద పార్కులోని వైఎస్సార్ స్కేటింగ్ రింక్‌లో 68వ అంతర్ జిల్లాల స్కేటింగ్ పోటీలను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. పాఠశాల విద్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు అండర్-11, 14, 17 విభాగాల్లో పాల్గొంటున్నారు. ముందుగా కలెక్టర్ జాతీయజెండా ఆవిష్కరించగా క్రీడా పతాకాన్ని డీఈవో రమేష్, డీఎస్‌ఏ సీఈవో బి.శ్రీనివాసకుమార్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే క్రీడా జ్యోతిని వెలిగించారు. రూరల్ ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ రానున్నరోజుల్లో కాకినాడలో జాతీయస్థాయి పోటీలు నిర్వహించాలన్నారు. క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శి జార్జి, రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ కోశాధికారి రమేష్ పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు వి.రవిరాజు, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

కాకినాడలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలు శుక్రవారం రాత్రి వరకు ఉత్సాహంగా సాగాయి. మొదటిరోజు 500 మీటర్లు స్పీడ్ విభాగంలో విజేతలను ప్రకటించారు. అండర్-11 బాలికల విభాగంలో.. బాలికల్లో.. గుంటూరుకు చెందిన టి.నాగదుర్గ బంగారం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మోసా అనికసుశాన్ రజతం, ఆకుల కావ్యశ్రీ కాంస్యం పతకాలు సాధించారు. బాలురలో.. తూర్పుగోదావరికి చెందిన విరోధి రిషేశ్వర్ బంగారం, కోనల వర్షిత్ రజతం సాధించగా విశాఖకు చెందిన కరణం జైచందన్ కాంస్యం పతకాన్ని కైవసం చేసుకున్నాడు. అండర్-14 విభాగంలో.. బాలికల్లో.. నెల్లూరుకు చెందిన అద్విక రమ్య బంగారు పతకం సాధించగా కృష్ణా జిల్లాకు చెందిన టి.తనూజసాయి రజతం, తూర్పుగోదావరికి చెందిన ఉంగరాల హర్షిక కాంస్యం పతకాలు సాధించారు. బాలుర విభాగంలో.. తూర్పుగోదావరికి చెందిన నెల్లూరు నిఖిల్ ఈశ్వర్ బంగారం, కట్టా గగన్ రజతం, కృష్ణాకు చెందిన కె.విఘ్నేష్ కాంస్యం సాధించారు. అండర్-17 విభాగం.. బాలికల్లో తూర్పుగోదావరికి చెందిన వి.వీరవర్షిణి బంగారం, విశాఖకు చెందిన విద్యా ప్రణతి రజతం, నెల్లూరుకు చెందిన ఎస్.జాస్మిత కాంస్యం సాధించారు. బాలుర విభాగంలో.. విశాఖకు చెందిన పి.జాన్సన్ బంగారం, అంబుజూరి లోహిత్‌సాయి రజతం సాధించగా తూర్పుగోదావరికి చెందిన కోట లిఖిత్ కాంస్య పతకం సాధించాడు. అండర్-19 విభాగంలో మహిళల్లో.. చిత్తూరుకు చెందిన కె.స్నేహాకృతి బంగారం, కృష్ణాకు చెందిన వి.జాహ్నవి రజతం, పశ్చిమగోదావరికి చెందిన మౌనిక దివ్య కాంస్య పతకాలు సాధించారు. పురుషుల్లో.. చిత్తూరుకు చెందిన కె.శ్రీవింద్యన్ బంగారం, కృష్ణాకు చెందిన జశ్వంత్ రజతం, తూర్పుగోదావరికి చెందిన కుసుమ అర్జున్ కాంస్యం సాధించారు. వీరిలో కొంతమందిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని స్కూల్‌గేమ్స్ జిల్లా కార్యదర్శి లంకా జార్జి తెలిపారు.

ఆశ.. నిరాశ..!

పోటీల్లో పాల్గొనకుండానే గాయపడ్డ విద్యార్థిని



కాకినాడఅర్బన్, అక్టోబరు 18: ఒక్కోసారి మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా అనుకోకుండా కొన్ని సంఘటనలు జరుగుతాయి. స్కేటింగ్‌లో పాల్గొని రాణించాలని జిల్లాలు దాటి కాకినాడ వచ్చిన విద్యార్థిని ప్రాక్టీసు చేస్తున్న సమయంలో జారి పడిపోవడంతో చేతికి గాయమైంది. అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందిన ఏడో తరగతి విద్యార్థిని పి.హైందవి శుక్రవారం కాకినాడలో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీల్లో పాల్గొనడానికి తోటి విద్యార్థులతో కలిసి వచ్చింది. సాయంత్రం పోటీల్లో పాల్గొనడానికి రింక్‌లో సాధన చేస్తుండగా జారిపడిపోయింది. దీంతో ఆమె ఎడమ చేతికి గాయమైంది. ఎన్నో ఆశలతో పోటీల్లో పాల్గొనాలని వచ్చిన హైందవి ఆశ నిరాశైంది. ఆస్పత్రికి తరలించి వైద్యసేవలందించారు.



చిన్నారి గుండె ఆపరేషన్‌కు మహేష్‌బాబు సాయం

పి.గన్నవరం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): నువ్వు కాపాడిన 3772వ ప్రాణం స్వామి, నువ్వే మా దేవుడని నువ్వు నమ్మే పనిలేదు. మాకు నమ్మించే అక్కరలేదు.. సామీ.. ఇది నిదర్శనం ఇది నిదర్శనం... అంటూ మహేష్ బాబు సినిమాలో ఓ డైలాగ్‌తో ఫ్లెక్సీని ఏర్పాటుచేశారు పి.గన్నవరం శివారు కత్తులవారిపేట సూపర్‌స్టార్ ఫ్యాన్స్ కత్తులవారిపేటకు చెందిన రెండేళ్ల చిన్నారి రిత్వికకు గుండెకు రంధ్రం పడిందని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులు నాగాబత్తుల తాతాజీ, జ్యోతి దంపతులు ఆందోళన చెందారు. మహేష్‌బాబు ఫౌండేషన్‌ను ఆశ్రయించగా, సెప్టెంబరు 16న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్ జరిగింది. దీంతో గ్రామస్తులు ఇటీవల మహేష్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఫ్లెక్సీ పెట్టారు.



కత్తులవారిపేటలో మహేష్‌బాబు ఫ్యాన్స్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ.. మహేష్‌బాబు ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న చిన్నారితో తల్లిదండ్రులు

21న కాకినాడలో జాబ్ మేళా

కాకినాడ సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఈనెల 21న కాకినాడలోని వికాస కార్యాలయం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు తెలిపారు. ఈ జాబ్‌మేళాలో వివిధ కంపెనీల్లో జూనియర్ అకౌంటెంట్, ఆఫీసు అకౌంటెంట్, ఫైనాన్సియల్ అడ్వయిజర్, టెక్నీషియన్, టెలీకాలర్, టెలీసేల్స్ రిప్రజెంటేటివ్స్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. ఈ ఉద్యోగాలకు ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటిఐ, డిప్లమో, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన 35 సంవత్సరాలలోపు అభ్యర్థులు అర్హులన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సోమవారం ఉదయం 9 గంటలకు కాకినాడ కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్దకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నంబర్ 7799376111లో సంప్రదించాలని లచ్చారావు ఒక ప్రకటనలో కోరారు.

అదనపు క్యూ లైన్ల ఏర్పాటుకు చర్యలు



క్యూ లైన్ల ఏర్పాటును పరిశీలిస్తున్న ఏఈఈ రామకృష్ణ, డీఈఈ రాంబాబు

అన్నవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నవంబరు 1న ప్రారంభమయ్యే కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సత్యదేవుని సన్నిధికి అసంఖ్యాకంగా విచ్చేసే భక్తులకు సౌకర్యాల కల్పనపై అధికారులు దృష్టిసారించారు. ఇందులో భాగంగా శుక్రవారం అదనపు క్యూలైన్లకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. రూ.300 వ్రతం చేయించుకునే భక్తులు, సాధారణ దర్శనం చేసుకునేవారికి స్వామివారి పవళింపు సేవ మందిరం ప్రాంతంలో మరో రెండు అదనపు క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అక్కడ ఫ్లోరింగ్ కిందకు ఉండడంతో ఎత్తు చేయించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ సూచించారు. కార్యక్రమంలో డీఈఈ రాంబాబు పాల్గొన్నారు.

337 గ్రాముల వెండి శంఖం
సత్యదేవునికి బహూకరణ

అన్నవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రత్నగిరివాసుడైన సత్యదేవునికి తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన బొడ్ల వెంకట రామనరసయ్య 337 గ్రాముల వెండితో శంఖం చేయించారు. శుక్రవారం దానిని ఆలయ అధికారి కంచిబొట్ల రాంబాబుకు అందించారు. దాతను ఆయన అభినందించారు.





సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి

సభ్యత్వ నమోదులో నాలుగో స్థానంలో 'తూర్పు'

రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వం

బీజేపీ సభ్యత్వాలపై సమీక్షలో రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మండిపడ్డారు. శుక్రవారం ఆమె తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో సభ్యత్వ నమోదుపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సభ్యత్వాల నమోదులో తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉందని... కార్యకర్తల కష్టం, వారి కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవడానికి కేంద్రం తన వంతు సహకారం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా సెంట్రల్ ట్యాక్స్ వసూళ్లలో రాష్ట్ర వాటా 42 శాతంలో రెండు నెలలకు కలిపి 7,800 కోట్లు అందించిందన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి కేంద్రం రాష్ట్రానికి 4 వేల కోట్లకు పైగా నిధులు ఇచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు ఇటీవల పల్లెల్లో రోడ్ల మరమ్మతులకు రూ.700 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారని, కేంద్రం తోడ్పాటుతోనే ఇది సాధ్యమైందన్నారు. వీటితో పాటు అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.12,500 కోట్లు కేటాయించిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పోలవరం ఆగిపోయిందని, డయాఫ్రం వాల్ కూడా దెబ్బతిందన్నారు. దీంతో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.15 వేల కోట్లు కేటాయించడమే కాకుండా దెబ్బతిన్న డయాఫ్రంవాల్ నిర్మాణం కోసం మరో రూ.900 కోట్లు ఇస్తామని కేంద్రం చెప్పిందన్నారు. విశాఖ రైల్వే జోన్ నిర్మాణం త్వరలోనే జరుగుతుందని, ఎయిర్‌పోర్టు విస్తరణ, రాజమహేంద్రవరం ఈస్ట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి, అనపర్తి కెనాల్ రోడ్డును నేషనల్ హైవేగా డిక్లేర్ చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంటును ప్రైవేటీకరణ చేస్తారనే మాట కాకుండా దాన్ని లాభాల్లోకి ఎలా తీసుకురావాలనే దానిపై కేంద్రం దృష్టిపెట్టిందన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో సభ్యత్వాలు ఇప్పటికే లక్షకు పైగా దాటాయని.. నమోదుకు ఇంకా సమయం ఉన్నందున సభ్యత్వాలు పెరిగేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సిద్ధార్థనాథ్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 17 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయని, తెలంగాణ కంటే ఏపీలోనే సభ్యత్వాల నమోదు బాగుందన్నారు. దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా సభ్యత్వాల నమోదు లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. సమావేశంలో అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, హారిక, కురగంటి సతీష్, అడబాల రామకృష్ణారావు, ఎనుముల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



ఏకే మల్లవరంలో వివాదానికి దిగిన ఇరువర్గాల ప్రజలు

ఏకే మల్లవరంలో ఇరు వర్గాల మధ్య వివాదం

ఉద్రిక్తత, పోలీసుల మోహరింపు

గొల్లప్రోలు రూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరంలో ఇరువర్గాల మధ్య ఏర్పడిన వివాదంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రెవెన్యూ, పోలీసు అధికారులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఏకే మల్లవరంలో చర్చి పాస్టర్ భార్య చనిపోతే అక్కడే ఖననం చేయడం, చర్చి బయట వినాయకుడి ఫ్లెక్సీ ఏర్పాటు, తొలగింపు, ప్రజలు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన బల్లలను తీసివేయడం వంటి ఘటనలు ఉద్రిక్తతలకు దారితీశాయి. దీనిపై కలిదిండి వీరబాబు, అన్నవరపు వీరబాబు, రాజమహేంద్రవరపు చంటి తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలు వివాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గొల్లప్రోలు తహసీల్దారు సత్యనారాయణ, పిఠాపురం సీఐ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్ఐ రామకృష్ణ అక్కడకు చేరుకుని పరిస్థితిని అంచనా వేశారు. ఇరువర్గాలు పరస్పరం ఫిర్యాదుచేసుకోవడంతో పాటు వాదనలకు దిగడంతో సుమారు ఆరు గంటల పాటు ఏమి జరుగుతుందోనన్న ఆందోళన ఏర్పడింది. బల్లలు ఏర్పాటు



శాంతి కమిటీ ఏర్పాటుపై చర్చిస్తున్న తహసీల్దారు, ఎస్ఐ

చేసేందుకు చర్చి నిర్వాహకులు అంగీకరించలేదు. వాటిపై కూర్చున్న వారు మహిళలను ఏడిపిస్తున్నారంటూ సిమెంటు బెంచీల ఏర్పాటును అడ్డుకున్నారు. ఇరువర్గాలతో చర్చించి అక్కడ బెంచీలు ఏర్పాటు చేశారు. ఇరువర్గాలు సంయమనంతో ఉండాలని సూచించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయంలో ఇరువర్గాలతో తహసీల్దారు, ఎస్ఐలు చర్చలు జరిపి శాంతి కమిటీని ఏర్పాటు చేశారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

స్థలం అమ్మకం

అమలాపురం పేరూరు Y జంక్షన్‌లో అల్లవరం రోడ్డులో ఐదున్నర సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. కావలసినవారు సెల్: 98495 66647, 77020 97293 సంప్రదించగలరు.
AJD:

WANTED

» రెడ్డీస్ కంపెనీ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్, మరియు హెల్పర్స్, ఆడ/మగ వారు కావలెను. విశాఖపట్నం, హైదరాబాద్. జీతం : సూపర్‌వైజర్‌కు రూ.25,000/-, హెల్పర్‌కు రూ.19,000/-. వసతి, భోజనం కలదు. సంప్ర. 6309895378.
AJV_204709

VEHICLE FOR SALE

» AP-31-CA-5666 HYUNDAI VERNA 1.6 Model 2012, వాహనములు ది. 24-10-24న ఉదయం 10-30ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్ ✆ 99639 97127, 99490 23859
AJB - 823

కావలెను

రాజమండ్రి మరియు పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు మెడికల్ రెప్స్ F/M కావలెను మరియు కంప్యూటర్ అనుభవం గల స్టాఫ్ కావలెను. మంచి జీత భత్యములు ఇవ్వబడును. ఇ.సం. సెల్: 9494915678, 96666 65352

జీజీయూలో జనవరి 8 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

రాజానగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషా ఔన్నత్యాన్ని దశదిశలా మరింత చాటిచెప్పేలా ప్రపంచ తెలుగు మహాసభలను 2025 జనవరి 8, 9, 10 తేదీల్లో జీజీయూ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు చాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు) శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జీజీయూ ఏర్పాటుచేసిన సమావేశంలో ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ పూర్తి బాధ్యతలను చైతన్య సంస్థలే చేపడుతున్నట్టు చెప్పారు. దీనికి ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు, హైకోర్టు న్యాయమూర్తులు, సినీ తారలు, కేంద్ర మంత్రులు హాజరవుతారన్నారు. ప్రాంగణంలో నన్నయ్య భట్టారక వేదిక, రాజరాజనరేంద్ర వేదిక, కందుకూరి వీరేశలింగం అనే పేర్లతో మూడు ప్రధాన వేదికలు ఏర్పాటు చేస్తామన్నారు. పలువురు ప్రముఖులకు సంక్రాంతి, విశిష్ట పురస్కారాలు అందజేస్తామని సత్యనారాయణరాజు చెప్పారు. పద్య పఠనం, గద్య పఠనం, అవధానాలు జరుగుతాయన్నారు. సంగీత దర్శకుడు మణిశర్మ, పాటల సాహిత్య ప్రసిద్ధ రచయిత అనంత్‌శ్రీరామ్, కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. సమావేశంలో జీజీయూ ఉప కులపతి యు.చంద్రశేఖర్, సాహిత్యవేత్తలు విశ్వనాథ గోపాలకృష్ణ, యర్రాప్రగడ రామకృష్ణ, సప్పా దుర్గాప్రసాద్, పీటీవీ సంజీవరావు, విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నకిలీ రసీదు వ్యవహారంపై ఫిర్యాదు

అన్నవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో భక్తుడికి సత్రం గది కేటాయింపునకు సంబంధించి నకిలీ రసీదు అందించిన వ్యవహారంపై శుక్రవారం సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం నుంచి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎవరి పేర్లు ప్రస్తావించకుండా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక కాంట్రాక్టు ఉద్యోగి, ఒక రెగ్యులర్ ఉద్యోగి పాత్ర ఉన్నట్టు విశ్వసనీయవర్గాల సమాచారం.

సత్య దీక్షకు వేళాయె...

- ఈ నెల 27న ప్రారంభం
- నవంబరు 6న 8 రోజుల దీక్ష
- 14న తొమ్మిది రోజుల దీక్ష
- 23న ఇరుముడి సమర్పణ



అన్నవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా పూజలందుకుంటున్న సత్యదేవుని దర్శనం చేసుకుంటేనే ఎంతో పుణ్యఫలంగా భక్తులు విశ్వసిస్తారు. అటువంటిది ఎంతో నియమ, నిష్ఠలతో 27 రోజుల పాటు సత్యదీక్ష చేపడితే మరింత పుణ్యఫలం లభిస్తుందని ప్రగాఢ విశ్వాసం. అయ్యప్ప, భవానీ దీక్షల మాదిరిగా అన్నవరం సత్యదేవుని దీక్ష బహుళ ప్రాచుర్యం పొందింది. ఆశ్వయుజ మాసంలో మఖ నక్షత్రం రోజున ప్రారంభమయ్యే సత్యదీక్ష కార్తీక మాసంలో మఖ నక్షత్రం రోజున ఇరుముడి సమర్పణతో ముగుస్తుంది. ఈ ఏడాది సత్యదీక్షలు అక్టోబరు 27న ప్రారంభమవుతాయి. మొదట్లో 27 రోజుల దీక్షను ప్రవేశపెట్టగా కాలక్రమంలో మహిళలను దృష్టిలో ఉంచుకుని 18 రోజులు, 9 రోజులు అమలు చేశారు. సత్యదీక్ష ఎప్పుడు తీసుకున్నా ఇరుముడి సమర్పణతో కార్తీక మాసంలో మఖ నక్షత్రం రోజునే ముగుస్తుంది.

27 రోజుల దీక్ష అక్టోబరు 27న, 18 రోజుల దీక్ష నవంబరు 6న, తొమ్మిది రోజుల దీక్ష నవంబరు 14న ప్రారంభమవుతాయి. నవంబరు 23న విరమించాలి. హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా గిరిజనులతో దీక్ష ఇస్తున్నారు. వారికి దేవస్థానం తరఫున దీక్షా వస్త్రాలు, మాలలు ఉచితంగా అందిస్తారు. ఈ ఏడాది 600 మంది గిరిజనులకు దీక్షా వస్త్రాలు ఇచ్చారు.

నియమావళి

- సత్యదీక్షాపరులు పసుపు రంగు వస్త్రాలు ధరించాలి. తెల్లవారుజామున లేచి సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయానికిముందు చన్నీటితో శిర స్నానము చేయాలి.
- దీక్షాకాలంలో ప్రతి ఒక్కరినీ సత్యదేవ స్వరూపులుగా భావించి మగవారిని సత్యదేవ, ఆడవారిని సత్యగా సంబోధించాలి. తల్లిదండ్రులు, గురువులను, పెద్దలను గౌరవించి సేవించాలి.
- దీక్షాకాలం ఎల్లవేళలా విభూతి, కుంకుమ బొట్టు ధరించి సత్యదేవాయ నమః అంటూ స్మరించాలి. మాలలు ఎట్టి పరిస్థితుల్లో నేలకు తాకకుండా చూసుకోవాలి. ఒకపూట ఆహారం భుజించి రెండవపూట అల్పాహారం తీసుకోవాలి. మాంసాహారం, ఉల్లి, ఎటువంటి మసాల దినుసులు ఉపయోగించని ఆహారమే భుజించాలి.
- పూజ, భిక్ష, భజన సమయాల్లో చొక్కాలు ధరించరాదు. త్రికరణ శుద్ధిగా బ్రహ్మచర్యం పాటించి నేలపై కొత్త చాప, కొత్త దుప్పటి వేసుకుని విశ్రమించాలి.
- పాదరక్షలు ధరించడం, పొగ తాగడం, కిళ్లీలు నమలడం వంటివి మానుకోవాలి. క్షవరం చేయించుకోవడం, మద్యం సేవించడం, జూదం ఆడడం వంటి చేయకూడదు. బహిష్టు అయిన మహిళలను చూసినా, శవమును చూసినా వెంటనే స్నానమాచరించి ఇంటికి చేరుకోవాలి. సత్యమునే పలుకుతూ గురుస్వాముల మాటలను మిక్కిలి ఆజ్ఞగా భావించాలి.
- దీక్షలను వారి స్వగ్రామాల్లోని ఆలయాల్లో స్వీకరించినా సత్యదేవుని సన్నిధిలో ఇరుముడి సమర్పణతోనే విరమించాలి.



గిరిజనులకు దీక్షావస్త్రాలను ఉచితంగా అందజేస్తున్న అన్నవరం దేవస్థానం అధికారి

దేశకీర్తిని ఇనుమడింపజేస్తా

అండర్-17 స్విమ్మింగ్ భారత జట్టు సభ్యుడు మణికంఠ... ఈజిప్ట్ ఈత పోటీల్లో భారత్‌కు కాంస్యం




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మణికంఠ నవీన్

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 18: భారతదేశ కీర్తిని ఇనుమడింపజేస్తానని తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన స్విమ్మింగ్ క్రీడాకారుడు మణికంఠనవీన్ పేర్కొన్నాడు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో మణికంఠ మాట్లాడుతూ ఇటీవల ఈజిప్ట్ దేశంలో జరిగిన అండర్-17 స్విమ్మింగ్ పోటీల్లో భారత జట్టు కాంస్య పతకం సాధించిందని, ఆ జట్టులో తాను సభ్యుడిగా ఉన్నానన్నారు. తాను ఈజిప్ట్ వెళ్లి పోటీల్లో పాల్గొనేందుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపాడు. కోచ్ గ్రంధి రవితేజ్ ఇచ్చిన సూచనలు, సలహాలు ఎంతో తోడ్పడ్డాయన్నాడు. త్వరలో జరిగే ఏషియన్ గేమ్స్‌లో పాల్గొనాలనేది తన కోరిక అని.. రాష్ట్ర ప్రభుత్వం తగిన విధంగా ప్రోత్సాహం అందిస్తే మరింత కష్టపడి పతకం సాధించేందుకు కృషి చేస్తానని మణికంఠ చెప్పాడు. విలేకరుల సమావేశంలో నవీన్ తండ్రి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఇద్దరు మృతి

ఇంట్లో రిఫ్రిజిరేటర్ రిపేర్ చేస్తుండగా ఒకరు...



నాగవెంకటశేషాద్రి (పాత చిత్రం)

ముమ్మిడివరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం ఠాణేలంకలో విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. ఠాణేలంకకు చెందిన టీడీపీ నాయకుడు సుందరపల్లి నాగ వెంకటశేషాద్రి (50) తన ఇంట్లో రిఫ్రిజిరేటర్‌కు మరమ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. అతడిని ముమ్మిడివరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మోటారు సైకిల్ మెకానిక్‌గా జీవనం సాగిస్తున్న శేషాద్రికి భార్య ఆదిలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. అతడి ఆకస్మిక మృతితో జీవనాధారం కోల్పోయామని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అత్తారింట్లో రిఫ్రిజిరేటర్ శుభ్రం చేస్తుండగా మరొకరు...



నాగరాజు (పాత చిత్రం)

ఉప్పలగుప్తం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అత్తారింటికి వచ్చిన అల్లుడు మృత్యువాతపడడంతో వాసాలతిప్పలో విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం మొండెపులంకకు చెందిన కొప్పాడి నాగరాజు (29) రెండు రోజుల క్రితం ఉప్పలగుప్తం మండలం వాసాలతిప్పలోని అత్తవారి ఇంటికి వచ్చాడు. గురువారం సాయంత్రం ఇంట్లో రిఫ్రిజిరేటర్ శుభ్రం చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. అతడిని అమలాపురం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివాహమైన ఎనిమిదేళ్లకే భర్త మరణించడంతో భార్య జయలక్ష్మి విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చలమల రాజేష్ తెలిపారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లోపభూయిష్టం

- బీజేపీ సహా అన్ని పార్టీలకు ముడుపులు ఇచ్చిన 'మెగా' సంస్థ
- సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి
- అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్



రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 18: పోలవరం ప్రాజెక్టు నిర్మాణం లోపభూయిష్టంగా జరుగుతోందని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని రాజీవ్‌గాంధీ విద్యాసంస్థల్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ, జనసేన, వైసీపీలకు మెగా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ కోట్లాది రూపాయల ముడుపులు ఇచ్చిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఆరోపణలున్నా ఎంఈఐఎల్ కంపెనీకే ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను తిరిగి అప్పగించడాన్ని తప్పుబట్టారు. డయాఫ్రం వాల్ నిర్మాణంలో జరిగిన లోపాల వల్ల వాల్ కొట్టుకుపోయిందని కోట్లాది రూపాయల ప్రజా ధనం వృథా అయ్యిందన్నారు. దీనికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. సంబంధిత ఇంజనీర్లు, ముఖ్యమంత్రులను బాధ్యులుగా చేస్తారా అని నిలదీశారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని పోలవరం ప్రాజెక్టు డీపీఆర్‌ను పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగా ప్రాజెక్టు టెండర్లు పిలవాలని, డబుల్ డయాఫ్రంవాల్ నిర్మించాలని, నిర్వాసితులకు పరిహారం పూర్తిగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రికి లేఖ రాస్తున్నానన్నారు. తాను ఏ రాజకీయ పార్టీకీ చెందినవాడను కాదని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పారదర్శకంగా జరిగే వరకు పోరాడతానని హర్షకుమార్ చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ మురళీకృష్ణ

ఆధునిక సాంకేతిక అంశాలపై వృత్తిపరమైన అవగాహన పొందాలి

జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ

జేఎన్టీయూకే, అక్టోబరు 18: కాకినాడ జేఎన్టీయూ యూసీఈకే సీఎస్ఈ విభాగంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఏఐ, ఎంఎల్ ఆధ్వర్యంలో 'ఇండస్ట్రీ 4.0' అంశంపై రెండు రోజుల పాటు జరిగే ఎఫ్‌డీపీ కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ గౌరవ అతిథులుగా రెక్టార్ కేవీ రమణ, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ వి.రవీంద్రనాథ్, ఓఎస్డీ కోటేశ్వరరావు పాల్గొన్నారు. వీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రస్తుతం ఆదరణలో ఉన్న ఏఐ, ఎంఎల్, ఐటీటీ, డేటా సైన్స్, రోబోటిక్స్, త్రీడీ ప్రింటింగ్, ఏఆర్, వీఆర్ కోర్సులు పరిశ్రమలకు అనుగుణంగా అధ్యాపకులు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ద్వారా ఆధునిక సాంకేతిక అంశాలపై వృత్తిపరమైన అవగాహన పొందాలన్నారు. సీఎం చంద్రబాబు ఇటీవల ప్రస్తావించిన ఇండస్ట్రీ రెడీ కోర్సులకు సంబంధించిన ఎఫ్‌డీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు సమన్వయకర్తలను అభినందించారు.

రిసోర్స్‌పర్సన్లుగా డాక్టర్ కేఎం కృష్ణ, డాక్టర్ వల్లభ్‌రావు వ్యవహరించగా యూసీఈకే ప్రిన్సిపాల్ మోహన్‌రావు, కరుణ, చక్రవర్తి, శివరామకృష్ణ, డీఈ పద్మజారాణి, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

అస్సాగో పరిశ్రమకు వ్యతిరేకంగా...

22 నుంచి సామూహిక నిరవధిక దీక్ష

కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి శివగణేష్

గోకవరం, అక్టోబరు 18: తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డిలో అస్సాగో ఇథనాల్ ఆల్కహాల్ జల, వాయు, శబ్ద కాలుష్య కారక పరిశ్రమ నిర్వహణకు వ్యతిరేకంగా గ్రామంలో ఈ నెల 22న తాను సామూహిక నిరవధిక దీక్ష చేపట్టనున్నట్టు కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామాలను ఆన్ని, జనావాసాల మధ్యలో ఇథనాల్ పరిశ్రమ నిర్మించారన్నారు. నిర్వహణ ప్రారంభం నుంచీ పిల్లలు, వృద్ధులు, గర్భిణులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన చెందారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, 20 రోజుల్లో ఈ వ్యవహారాన్ని చక్కబెడతామని యాజమాన్యం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరిన గడువు పూర్తయినప్పటికీ సమస్యకు పరిష్కారం చూపలేకపోయారన్నారు. ఈ నేపథ్యంలో పరిశ్రమను మూసేయాలని కోరుతూ ఈ నెల 22న దీక్ష చేపట్టనున్నట్టు శివగణేష్ చెప్పారు.

హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

పిఠాపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో నిందితుడిని పిఠాపురం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను పిఠాపురం సీఐ శ్రీనివాస్, పట్టణ ఎస్ఐ మణికుమార్ శుక్రవారం సాయంత్రం వెల్లడించారు. కాకినాడ జిల్లా పిఠాపురం జగ్గయ్యచెరువు కాలనీలోని సత్తెమ్మతల్లి గుడి వద్ద మేడిశెట్టి రామకృష్ణ తన అన్నయ్య బాబ్జీతో ఈనెల 16వ తేదీ సాయంత్రం గొడవపడ్డాడు. అది చూసిన పసుపులేటి శ్రీనివాస్ వారిని అడ్డుకున్నాడు. తన అన్నకు మద్దతుగా వస్తున్నాడన్న కోపంతో శ్రీనివాస్‌పై కత్తితో దాడి చేయగా తప్పించుకున్నాడు. దీంతో శ్రీనివాస్ స్కూటీపై పెట్రోల్ పోసి దహనం చేశాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ ఘటనకు పాల్పడిన రామకృష్ణను శుక్రవారం అతడిని ఇంటి వద్ద అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచనున్నారు.

జిల్లా శాస్త్రీయ నృత్య పోటీల్లో
భువనకు ప్రథమం

అనపర్తి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్ర శిక్ష నిర్వహించిన పోటీల్లో అనపర్తిలో జడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎన్.భువనప్రియ శాస్త్రీయ నృత్య పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించినట్టు హెచ్ఎం కె.కళ్యాణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని ఆమెతోపాటు ఎస్ఎంసీ చైర్‌పర్సన్ నల్లమిల్లి విజయలక్ష్మి,ఉపాధ్యాయులు అభినందించారు.

సైబర్ నేరాల్లో చిక్కుకోకండి

రాజానగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సమాజంలో రోజురోజుకు పేట్రేగిపోతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐడీ మంగళగిరి కార్యాలయ సీఐ డి.రాంబాబు చెప్పారు. గైట్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన, వర్క్‌షాప్‌లో ఆయన పలు సైబర్ నేరాలను వివరించి అలాంటివి నిరోధించడంలో తీసుకోవల్సిన జాగ్రత్తలను వివరించారు. సైబర్ నేరాల బారిన పడి వారు 1930హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలన్నారు.



నరసింహారావు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నరసింహారావు జయంతి

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రకేసరి యువజన సమితి, ఆంధ్ర కేసరి విద్యాసంస్థల వ్యవస్థాపకుడు రాజమహేంద్రవరం చారిత్రక పరిశోధకుడు యాతగిరి శ్రీరామ నరసింహారావు 88వ జయంతిని ఏకేసీ జూనియర్ కళాశాలలో మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ, యుక్తవయసులోనే సమాజహితం కోరి, టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తితో ఆంధ్రకేసరి యువజన సమితిని స్థాపించారని ఆయన ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జి.రమణయ్య, కళాశాల గౌరవ కార్యదర్శి జమ్మి రామారావు, చైర్మన్ జెట్టి ప్రసాదరావు, ఆర్.సాయిబాబు, ప్రిన్సిపాల్ ఐ.సుబ్రహ్మణ్యేశ్వరి, అధ్యాపక సిబ్బంది నివాళులర్పించారు. అలాగే ఆంధ్రకేసరి యువజన సమితి ఆధ్వర్యంలో ఇన్నీసుపేటలోని స్వాతంత్ర్య సమరయోధుల పార్కులోని నరసింహారావు విగ్రహానికి నివాళులర్పించారు. ఏకేసీ కాలేజీ చైర్మన్ అసదుల్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి పూర్వాధ్యక్షురాలు జక్కంపూడి విజయలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వైఎస్ నరసింహారావు స్మారక పురస్కారాన్ని సీనియర్ పాత్రికేయుడు బీవీ కృష్ణకుమార్‌కు అందించారు.

మధ్యాహ్న భోజనంలో
రాజీ పడొద్దు : ఎంఈవో

బిక్కవోలు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో రాజీ పడవద్దని ఎంఈవో పూర్ణచంద్రరావు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ఆయన కొమరిపాలెం ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల వర్క్ బుక్స్ పరిశీలించి, సిలబస్ ప్రకారం బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

కోడిపందాల శిబిరంపై దాడి

రంగంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముకుందవరంలో జీడిమామిడి తోటలో స్థానిక నాయకుడు ఆధ్వర్యంలో ఈ నెల 16న రాజానగరం, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాలకు చెందిన సుమారు 28 మంది విందు ఏర్పాటు చేసుకొని అనంతరం అక్కడే కోడి పందాలు నిర్వహించారు. సమాచారం తెలుసుకున్న అనపర్తి సీఐ వి.సంపత్ ఆధ్వర్యంలో బిక్కవోలు, అనపర్తి ఎస్.ఐ వి.రవిచంద్రకుమార్, శ్రీనునాయక్ సిబ్బందితో దాడి చేశారు. వారి నుంచి రెండు కార్లు, నాలుగు మోటార్‌సైకిళ్లు, 18 కోళ్లు, రూ.2,01,590 నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. అయితే 16వ తేదీ మధ్యాహ్నం ఈ సంఘటన జరిగితే 17వ తేదీ రాత్రి వరకు ఈ విషయం బయటకు తెలియకుండా పోలీసులు గోప్యంగా ఉంచారు. ఆలస్యంగా సమాచారం తెలపడంతో పోలీసులపై ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై వివరణ అడుగగా ఎస్.ఐ.కృష్ణసాయి 16వ తేదీ సెలవులో ఉన్నందునే ఆలస్యం అయిందని పోలీసులు తెలిపారు.

బాలిక అదృశ్యం

రంగంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్రవరం సింహాచలంనగర్‌కు చెందిన 16 ఏళ్ల గుడిబండ వెన్నెల ఈ నెల 17వ తేదీ మధ్యాహ్నం రంగంపేట మండలం కోటపాడులో ఉన్న అమ్మమ్మ వద్దకు వచ్చి గంట తరువాత తిరిగి ఇంటికి వెళ్తున్నానని బయలుదేరి ఇంటికి చేరలేదు. దీంతో బాలిక తల్లి కుమారి రంగంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తోట కృష్ణసాయి తెలిపారు. బాలిక ఆచూకీ తెలిస్తే 9440904854కు ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని కోరారు.

ఇసుకను అందుబాట్లోకి తేవాలి
సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చి నిర్మాణ రంగంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం రాజమహేంద్రవరంలోని శ్యామలా సెంటర్‌లో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినా మార్కెట్‌లో ఉచిత ఇసుక కాదు కదా డబ్బులకు కూడా ఇసుక అందుబాటులో లేదని అన్నారు. రీచ్‌ల్లో ఇసుక గుట్టలు ఉన్నా కొనుగోలుదారులకు నో స్టాక్ బోర్డులు పెట్టడంతో కష్టాలు తప్పడంలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి
గ్రామ సభలు

- రీ సర్వేలో సమస్యలుంటే పరిష్కరించుకోవాలి: కలెక్టర్
- చిడిపి సభలో ఫిర్యాదుల స్వీకరణ

కొవ్వూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో శుక్రవారం రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతుల స్వీకరణ గ్రామసభను నిర్వహించారు. 18 ఫిర్యాదులు స్వీకరించారు. రీసర్వేలో జరిగిన తప్పులను సర్పంచ్ పాలడుగుల లక్ష్మణరావు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ కంఠంలో 22ఏ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు. సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ దుర్గాప్రసాద్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో రైతులు రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో రాణి సుస్మిత, మండల సర్వేయర్ వి.కృష్ణకుమార్, నజిమ్, కార్యదర్శి రామకృష్ణ, వీఆర్వో బంగారుబాబు రైతులు పాల్గొన్నారు.



శ్రీరంగపట్నం సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల

సద్వినియోగం చేసుకోవాలి: బత్తుల

కోరుకొండ/సీతానగరం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కోరుకొండ మండలం శ్రీరంగపట్నం, సీతానగరం మండలం కూనవరంలో జరిగిన గ్రామసభలకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ విచ్చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలను రైతులు సద్వినియోగంచేసుకోవాలన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీ కానీ, 22ఏ అక్రమాలు, రికార్డుల తారుమారు, అడంగళ్ లోపాలు, ఏ1 రిజిస్టర్ లోపాలు ఈనం, జిరాతీ భూముల అవకతవకలు, ఆన్‌లైన్ ట్యాంపరింగ్, సరిహద్దు వివాదాలు, ఏ ఇతర భూ సమస్యలు ఉన్నప్పటికీ ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సదస్సులో కార్యక్రమంలో తహశీల్దార్ సుస్వాగతం, సర్పంచ్ మద్దాల పెద అమ్మాజీ, మద్దాల రమణ, మాజీ ఎంపీపీ బదిరెడ్డి సత్యనారాయణ మూర్తి, అడపా శ్రీనివాస్, ఆర్ఐలు, వీఆర్వోలు, వీఆర్ఏలు కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అనపర్తి: మండలంలోని పెడపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రైతుల నుంచి 40 ఫిర్యాదులు అందినట్టు తహశీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు. రీ సర్వేలో జరిగిన తప్పులను సర్వేలో జరిగిన ఇబ్బందులను తెలుపుతూ రైతులు దరఖాస్తులు అందించారు. తహశీల్దార్ మాట్లాడుతూ రైతుల అర్జీలను పరిశీలించి సర్వేలో జరిగిన తప్పులను సరిచేస్తామని అన్నారు. ఈ నెల 19న కుతుకులూరులో గ్రామ సభ నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ తులసి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.



కొవ్వూరు: చిడిపి సభలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

మొక్కుబడిగా రెవెన్యూ సదస్సు

రాజానగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రీ సర్వేలో భూ సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రెవెన్యూ గ్రామ సభలు మండలంలోని సూర్యారావుపేటలో మొక్కుబడిగా ప్రారంభించారు. ముందుగా ఏవిధమైన సమాచారం లేకుండా సభ నిర్వహించడంతో రైతులు లేక వెలవెలబోయింది. తమ భూములకు సంబంధించిన సమస్యలను అధికారులకు చెప్పుకునేందుకు ఇంతకాలం ఎదురు చూసినప్పటికీ ప్రచారం లేకపోవడంతో సదస్సులను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. సదస్సులను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే దిశగా అధికారులు అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

బిక్కవోలు: బిక్కవోలు, రాళ్లఖంద్రిక గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు రైతులు తమ జాయింట్ పట్టాలను విడదీయాలంటూ దరఖాస్తులు ఇచ్చారని తహశీల్దార్ డబ్ల్యుఎల్ రమణి తెలిపారు. డీటీ సత్యకృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

త్వరగా పరిష్కరించాలి
ఎస్టీ రాజాపురం సభలో జేసీ చిన్నరాముడు

రంగంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వంలో నిర్వహించి భూమి రీసర్వేలో ఏర్పడిన సమస్యలను త్వరగా పరిష్కరించాలని జేసీ చిన్నరాముడు అన్నారు. మండలంలోని ఎస్టీ రాజాపురంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని రెవెన్యూ సిబ్బందితో మాట్లాడారు. సమస్య వచ్చినప్పుడు తక్షణమే స్పందించి పరిష్కరించాలన్నారు. గ్రామ సభలో పాల్గొన్న రైతులు నల్లమోలు వీరబాబు, కత్తి శ్రీనివాసరావు, గొల్లపల్లి చక్రవర్తి, పొన్నగంటి వెంకట్రావు, అన్నందేవుల శ్రీనివాస్, అడబాల సాయిబాబు గతంలో చేసిన భూరీసర్వే వల్ల తక్కువ ఉన్న వారికి ఎక్కువగానూ ఎక్కువ ఉన్న వారికి తక్కువ భూమి ఉన్నట్లు నమోదయిందన్నారు. ఈ సమస్యలపై గురించి వీఆర్వో నరేష్‌రెడ్డి తెలియజేసినా పరిష్కరించలేదని పలువురు రైతులు జేసీకి చెప్పారు. దీనిపై జేసీ.. వీఆర్వో నరేష్‌రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి అడ్డంకులుంటే వారికి వివరించి చెప్పాలన్నారు. కార్యక్రమంలో భూమి రీసర్వేపై రైతులు చెప్పిన ఫిర్యాదులను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అడబాల వెంకటరావు, నల్లమిల్లి చిన్నామాష్టారు, తహశీల్దార్ ఉండవిల్లి రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



రైతుల సమస్యలు తెలుసుకుంటున్న జేసీ

తూతూ మంత్రంగా
రెవెన్యూ గ్రామసభలు
సమాచార లేమితో వెలవెల

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 18: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలు తూతూ మంత్రంగా నడుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న భూహక్కు-భూసర్వే పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కొందరు రైతులకు ఎక్కువ, మరికొందరికి తక్కువ భూమి నమోదు చేయడం, మ్యుటేషన్ వ్యవహారంలో సర్వేయర్ రిపోర్టులు లేకుండానే తహశీల్దార్ కార్యాలయానికి కనీసం దరఖాస్తు చేయకుండా మార్పులు చేయడం, ప్రభుత్వ స్థలాలను మార్చివేయడం వంటి సంఘటనలు జరిగాయి. ఇటువంటి సమస మస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవెన్యూ సభలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే గ్రామసభలు నిర్వహిస్తున్న విషయం గ్రామస్థులకు తెలియడం లేదు. హుకుంపేటలో శుక్రవారం నిర్వహించిన సభకు ఇన్‌చార్జి తహశీల్దార్ రమ్య విచ్చేసి ఆమె మాట్లాడారు. రీసర్వేలో రైతుల భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తోందని చెప్పారు. అయితే ఆ సభకు పంచాయతీ సిబ్బంది, వేళ్ల మీద లెక్కవేసే నాయకులు తప్ప అసలు రైతులు హాజరు కాలేదు. గ్రామ సభల విషయం తమకు తెలియదని పలువురు రైతులు బాహాటంగా చెబుతున్నారు. సభల విషయం గురువారం రాత్రి తమకు తెలిసిందని వీఆర్వోలు చెబుతున్నారు. ఏదేమైనా కనీసం రెండు రోజుల ముందు అయినా సంబంధిత అధికారులు గ్రామంలో దండోరా వేయిస్తే, తమ సమస్యలను అధికారులకు చెప్పుకొనేందుకు వీలుపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. హుకుంపేటలో నిర్వహించిన రెవెన్యూ సభలో మ్యూటేషన్, పాసుపుస్తకాలు మంజూరు, విస్తీర్ణం తదితర సమస్యలపై 17 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

నాణ్యమైన ఆహారం తీసుకోవాలి

అవగాహన సదస్సులో జిల్లా ఆహార భద్రత అధికారి రుక్కయ్య



సదస్సులో మాట్లాడుతున్న రుక్కయ్య

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతిఒక్కరు నాణ్యమైన ఆహారం తీసుకోవాలని జిల్లా ఆహార భద్రత అధికారి రుక్కయ్య అన్నారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఆహార భద్రతపై జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు రుక్కయ్యతోపాటు ఆయన, లీగల్ అండ్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శామ్యూల్‌రాజు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్‌కుమార్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. రుకయ్యా మాట్లాడుతూ హోటల్స్‌లో ఆహారాన్ని వేయించే నూనె మూడు సార్లుకు మించి వాడకూడదన్నారు. టీపీసీ మీటర్‌లో 25శాతానికి మించి వస్తే కేసు నమోదు చేస్తామన్నారు. శామ్యూల్ రాజు మాట్లాడుతూ ఏదైనా వస్తువును కొనేటప్పుడు తయారీ తేదీ, గడువు చూసుకోవాలన్నారు. గడువు ముగిసిన ఆహారాన్ని కొనుగోలు చేసుకుని తినడం వల్ల దుష్ప్రభావాలు కలుగుతాయన్నారు. అనంతరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు నాణ్యమైన ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలని, కొనేటప్పుడు వాటి లేబుల్స్‌పై తేదీలను గమనించుకోవాలన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యుడు ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో నాణ్యమైన ఆహారం తీసుకోవాలనే ప్రతిజ్ఞను చేయించారు. సదస్సులో ఇన్‌చార్జి హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'న్యాయదేవత చేతిలో రాజ్యాంగం' చారిత్రక నిర్ణయం

రాజమహేంద్రవరం కల్చరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): న్యాయదేవత చేతిలో భారత రాజ్యాంగం ఉంచడం, కళ్లకు ఉన్న గంతలను తీసివేయడం చారిత్రాత్మక నిర్ణయమని అడ్వకేట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ధర్నాలకోట వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేవారు. ఈ నిర్ణయాన్ని తీసుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వై.చంద్రచూడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాకోర్టు సమీపంలోని అడ్వకేట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ అందరికీ సమన్యాయం కలిగించాలన్న సదుద్దేశంతో జడ్జి చంద్రచూడ్ సాహసోపేత నిర్ణయాన్ని తీసుకున్నారని, దీనిపై ప్రపంచ దేశాలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో గొట్టిముక్కల అనంతరావు, కాశీ శ్రీనివాసరావు, బీర అరుణ్‌కుమార్, కరుణాకర్‌రాజు, పీఎల్ నాగేశ్వరరావు, కుంచే రాంబాబు, కూనరెడ్డి హేమంత శ్రీనివాస్ పాల్గొన్నారు.

మసీదుల నిర్వహణపై నిర్లక్ష్యం తగదు

వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ ఆరిఫ్

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మసీదుల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ చైర్మన్ ఎండీ ఆరిఫ్ ఆరోపించారు. రాజమహేంద్రవరం జాంపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ గౌరవ వేతనం పొందుతున్న మసీదులు 118 ఉన్నాయని, 6నెలలుగా గౌరవ వేతనాలు లేవని, ఇమామ్, మౌజాన్‌లకు జీతాలిచ్చే పరిస్థితి లేక గ్రామాలలో మసీదుల నిర్వాహకులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. అధికారంలోకి రాగానే గౌరవ వేతనం పెంచుతామని హామీ ఇచ్చిన కూటమి పెండింగ్ గౌరవ వేతనం కూడా ఇప్పించలేకపోయిందన్నారు. తక్షణమే ఇమామ్‌లకు మౌజాన్‌లకు గౌరవవేతనజవిడుదల చేయాలని కోరారు.

ఎల్ఐసీ ఏజెంట్ల నిరసన

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 18: ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం లియాఫీ పిలుపు మేరకు ఏజెంట్లు చేస్తున్న ఆందోళన కార్యక్రమం శుక్రవారం 12వ రోజుకు చేరింది. నూతన వ్యాపారం జోలికి పోకుండా ఏజెంట్లు ఆందోళన చేస్తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం భోజన విరామ సమయంలో డివిజనల్ ఆఫీసు వద్ద ఏజెంట్లు పెద్దఎత్తున నినాదాలు చేసారు. పాలసీలు సమ్ ఎస్యూర్ (రూ. లక్ష పాలసీ) ఉంచాలని, పాలసీలపై జీఎస్‌టీ తొలగించాలని, పాలసీదారులకు బోనస్ పెంచాలని, పాలసీలు పాత పద్ధతిలో ఉండాలని, క్లాబ్లాక్ క్లాజు రద్దు చేయాలి అని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం మండలాధ్యక్షుడు ఆదిమూలం సాయిబాబా, డివిజన్ ఉపాధ్యక్షులు జీకే చంద్రశేఖర్, ట్రెజరర్ యర్నాగుల మోహన్, ఐ రవికుమార్ ఉపాధ్యక్షులు మట్టా సత్యనారాయణ, ఏజెంట్లు అన్నందేవుల అన్నవరం, ఎ.కృష్ణ , పిల్లా రమణ, లక్ష్మి, సత్య దితరులు పాల్గొన్నారు.

'పలుకు'కు టీవీసీ ట్రస్ట్ విరాళం

కడియం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): బుర్రిలంక గ్రామానికి చెందిన ఈశ్వరా ఫామ్స్ నర్సరీ అధినేత, టీవీసీ చారిటబుల్ సంస్థ చైర్మన్ తాడాల విష్ణుచక్రవర్తి-రాజరాజేశ్వరి దంపతులు రాజమహేంద్రవరం స్వరాజ్‌నగర్‌లో ఉన్న సంకల్పం సర్వీస్ ఆర్గనేజేషన్ పలుకు సంస్థకు ట్రస్ట్ తరుపున రూ.51,116 విరాళాన్ని అందించారు. ఈ మొత్తాన్ని పలుకు సంస్థ అధ్యక్షుడు జీవీవీ సత్యనారాయణకు అందజేశారు. కార్యక్రమంలో చక్రవర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గంబూషియా చేపల విడుదల

కడియం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనలో భాగంగా కడియం మత్స్యశాఖ ఇచ్చిన గంబూషియా చేపలు శుక్రవారం పలు ప్రాంతాల్లో వదిలారు. కడియం భాస్కరనగర్, శ్రీనగర్ కాలనీలోని మురికి కాలువ, మేకల దిబ్బ ప్రాంతంలోని చెరువులో నిల్వ ఉన్న నీటిలో గంబూషియా చేపలు వదిలినట్లు ఆరోగ్య విస్తరణాధికారి రామకృష్ణ తెలిపారు.

ఎమ్మెల్యే నెహ్రూ పుట్టినరోజు వేడుకలు



ఎమ్మెల్యే నెహ్రూకు నరసన్న చిత్రపటం అందజేస్తున్న నాయకులు

గోకవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కూటమి నాయకులు, అభిమానులు నెహ్రూ స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు మొర్త చిట్టిబాబు ఆధ్వర్యంలో ఠాణా సెంటర్ సమీపంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు.

కడియం: మాధవరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి.. ఎమ్మెల్యే నెహ్రూకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఈలి గోపాలం, నర్సరీ సంఘ డైరెక్టర్ రావిపాటి రామకృష్ణ, అన్నందేవుల శ్రీను పాల్గొన్నారు.

జ్యోతులకు నరసన్న శేషవస్త్రం, చిత్రపటం

కోరుకొండ, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే నెహ్రూ జన్మదినం సందర్భంగా కోరుకొండ నరసింహస్వామి శేషమాల, శేషవస్త్రం, చిత్రపటాన్ని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జిలు రొంగల శ్రీనివాస్, మింగి లక్ష్మీనారాయణ, మాతా ప్రభు అందజేశారు. ఈ మేరకు నెహ్రూను ఇర్రిపాకలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలి

ఎంపీ పురందేశ్వరికి ఆర్ట్స్ కాలేజీ పూర్వ విద్యార్థుల సంఘం వినతి

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ కళాశాలల్లో మాదిరిగానే ప్రభుత్వ కళాశాలల్లో కూడా పీజీసెట్‌తో సంబంధం లేకుండా స్పాట్ అడ్మిషన్లతో ప్రవేశాలు చేపట్టాలని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని కోరారు. ఈమేరకు శుక్రవారం ఎంపీ పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కలసి ఒక వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం సహ కార్యదర్శి అలికాని సత్యశివకుమార్ మాట్లాడుతూ స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశాలు కల్పించకపోతే అనాదిగా ఉన్న తెలుగు వంటి కోర్సులను ఎత్తివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. స్పాట్ అడ్మిషన్ వల్ల ఆయా కోర్సులకు అస్తిత్వం ఉంటుందని, ప్రభుత్వానికి నష్టం ఉండదన్నారు. ప్రభుత్వం దీనిపై ఆలోచన చేసి విద్యాశాఖను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని, వివిధ వైవిధ్యమైన శాస్త్రాల కోర్సులను కాపాడాలని ఆయన కోరారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

సీడ్బీ రీజనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవో శ్రీనివాస్

సీతానగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని స్మాల్ ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(సీడ్బీ) రీజనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీతానగరంలోని మండల మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవనంలో శిక్షణా కార్యక్రమాన్ని శ్రీనివాస్, లవ్లీహుడ్, సెర్ప్ జిల్లా మేనేజర్ హేమంత్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 230 మందికి రుణాలు ఇప్పించి, జీవనోపాధి, అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని ఆదాయం పెంచాలన్నారు. అందుకు గాను మండల ఏపీఎం, ఈసీ వీవోఏలకు శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం జిల్లా కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరిబాబు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

కడియం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సెర్ప్ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళల ఆర్థికాభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ 30 శాతం సబ్సిడీపై డ్వాక్రా సంఘాలు పరిశ్రమలను ఏర్పాటు చేసుకోడానికి రుణాలు అందిస్తున్నట్టు చెప్పారు. జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ అధికారి మాదవి మాట్లాడుతూ రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం హేమంత్, ఏపీఎం బి.అప్పలకొండ, సీసీ నాగభూషణం, యూనియన్‌బ్యాంక్, కెనరాబ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

శ్రీ ఫౌండేషన్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

రంగంపేట, అక్టోబరు 18: మండలంలోని జి.దొంతమూరు ఉన్న శ్రీ ఫౌండేషన్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని స్థానిక జడ్పీ హైస్కూల్ హెచ్ఎం వి.పార్థసారధి అన్నారు.శుక్రవారం రంగంపేట హైస్కూల్ ఆవరణలో 2023-24 విద్యా సంవత్సరానికి పదో తరగతిలో మండల స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పార్థసారధి అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన బంటు వాసు(రంగంపేట), ద్వితీయ స్థానం సాధించిన దుప్పలపూడి రమ్య(జి.దొంతమూరు), తృతీయ స్థానం సాధించిన దెయ్యాల హారిక(రంగంపేట) లకు శ్రీ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ కాళ్ల శ్రీను సమకూర్చిన సిల్వర్ మెడల్స్, జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ అభినందిస్తూ సంతకం చేసిన సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే ఆరు నుంచి పదో తరగతి వరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు
ఇద్దరి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గోకవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో రంపయర్రంపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. వాలీబాల్ అండర్-17 విభాగంలో పి.అనిల్‌కుమార్, అండర్-14 విభాగంలో బి.మనోహర్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని హెచ్ఎం గంధం ప్రమీలారాణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు శిక్షణ ఇచ్చిన పీడీ విజయకుమారిని ఉపాధ్యాయులతో కలిసి ఆమె అభినందించారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో ఆర్ట్స్ కళాశాల
విద్యార్థుల ప్రతిభ

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): భీమవరంలోని డీఎన్ఆర్ కళాశాలలో ఈనెల 16, 17 తేదీల్లో జరిగిన నన్నయ యూనివర్శిటీ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్, యూనివర్శిటీ సెలక్షన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల బ్యాడ్మింటన్ మెన్ టీమ్ మొదటిస్థానం సాధించింది. ఈ మేరకు కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామచంద్ర ఆర్‌కే విద్యార్థుల ప్రతిభను అభినందించారు. స్పోర్ట్స్ విభాగం ఇన్‌చార్జి ఎం.ప్రసాద్, పీడీలు వీవీవీ వెంకటలక్ష్మి, టి.విజయ్ పాల్గొన్నారు.

పోలీసులకు వైద్య శిబిరం



కడియం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా శుక్రవారం కడియం పోలీస్‌స్టేషన్‌లో పోలీసులకు ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. జిల్లా కమ్యూటీ పారామెడిక్ అండ్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్) ఆధ్వర్యంలో అధ్యక్షుడు బళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పీఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు ముఖ్యఅతిథిగా విచ్చేయగా సీఐ వెంకటేశ్వరరావు శిబిరాన్ని ప్రారంభించారు. రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ ఎంవీఆర్ మూర్తి పాల్గొని వైద్యసేవలందించారు. పనిఒత్తిడి వల్ల వచ్చే రుగ్మతలు బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.దేవానంద్, అబ్దుల్ రెహ్మాన్‌ఖాన్, మట్టా రమేష్, యు.ప్రసాద్‌బాబు, సీహెచ్ఎన్‌బీ కామరాజు, పి.సత్యనారాయణ ఆర్‌పీ, భవానీ డయాగ్నస్టిక్ సెంటర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.





భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు : కలెక్టర్ 8
రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పలువురు విద్యార్థులు



తాడిపర్రు గ్రామంలో ఇరుసామాజిక వర్గాల ప్రజలకు సూచనలు చేస్తున్న తహశీల్దార్

వాన జల్లు పడతా ఉంటే..

రాజమహేంద్రవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు 78.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లా సరాసరి వర్షపాతం 4.1 మిల్లీ మీటర్లు. బిక్కవోలు మండ లంలో అత్యధికంగా 29.4 మిల్లీమీటర్లు నమోదైంది. రాజానగరం 14.2, అనపర్తి 8.4, పెరవలి 8, నిడదవోలు 5.8,ఉండ్రాజవరం 4.8,చాగల్లులో 2.4, రంగంపేట 2.2, రాజమహేంద్ర వరం అర్బన్ 1.2, కోరుకొండలో 1, కడి య ం 0.8, రాజమహేంద్రవరం రూరల్ 0.4, గోక వరం 0.2 మిల్లీమీటర్లు నమోదైంది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు రోడ్లు ఛిద్రంగా మారాయి. మరో తుపాన్ ఉందన్న అధికారుల హెచ్చరికలతో రైతాంగం భయపడుతున్నారు. కొవ్వూరులో చిరుజల్లులు పడ్డాయి. దేవరపల్లి, నల్లజర్ల, తాళ్లపూడి, గోపాలపురం, సీతానగరం మండలాల్లో వర్ష పాతం నమోదు కాలేదు. గత మూడో రోజులు ఏదో ఒక చోట వర్షాలు పడుతూనే ఉన్నాయి. దీంతో కోతలు ఆలస్య మవుతున్నాయి. మరో వైపు కోతలు పూర్తయిన పంట అక్కడక్కడా కళ్లాలపైనే ఉంది. ఎటు నుంచి ఏ ప్రమాదం ముంచుకొ స్తుందోనని భయపడుతున్నారు.



సభ్యత్వ నమోదుపై సభను ప్రారంభిస్తున్న ఎంపీ పురందేశ్వరి

తూర్పున సభత్వాల నమోదులో రికార్డు సృష్టించారు.. రాష్ట్రంలో జిల్లాది 4వ స్థానం.. అభినందనీయమన్నారు. తెలంగాణ కంటే ఏపీలోనే బీజేపీ సభ్యత్వ నమోదు పెరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 10 కోట్ల సభ్యత్వాల లక్ష్యం చేరుకుంటామన్నారు.

- వివరాలు 8లో

తీరిన తాడిపర్రు విగ్రహ వివాదం

నిడదవోలు,అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి) : రెండు సామాజిక వర్గాల మధ్య రెండేళ్లుగా నెలకొన్న విగ్రహ ఏర్పాటు వివాదాన్ని పోలీస్,రెవెన్యూ అధికారులు శుక్రవారం సానుకూలంగా పరిష్కరించి ఒక కొలిక్కి తెచ్చారు. ఉండ్రాజవరం మండలం తాడిపర్రులో రెండేళ్ల కిందట సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితే విగ్రహావిష్కరణ సమయంలో ఇరువర్గాల మధ్య వివాదం జరిగింది. దీంతో నాటి నుంచి సమ స్యగానే ఉంది. ఇదిలా ఉండగా కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత గురువారం ఇరు వర్గాల నుంచి కొంతమంది సభ్యులతో పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం తహశీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్,ఎస్ఐ జి.శ్రీనివాసరావు ఇరు వర్గాలు, కమిటీ సభ్యులతో చర్చించారు. ఇప్పు డు ఉన్న ప్రదేశం నుంచి ఆరు అడుగులు పక్కకు విగ్రహం నిర్మించుకోవడానికి ఇరు వర్గాల అంగీకారాన్ని సర్పంచ్ సమక్షంలో తీర్మానించారు. సమస్య పరిష్కారం కావడంతో విగ్రహ శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టారు. శాంతిభద్రతలకు విఘాతం లేకుండా పనులు చేసుకోవాలన్నారు. సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 20 మందికి రూ.93 వేల జరిమానా

రాజమహేంద్రవరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనాలు నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగినా చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి.నరసింహకిషోర్ హెచ్చరించారు. జిల్లాలో రహదారుల ప్రమాదాల నివారణలో భాగంగా పలు ప్రాంతాల్లో శుక్రవారం తనిఖీలు చేశారు. జిల్లాలో ప్రతి రోజు అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో శుక్రవారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 20 మందిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచినట్టు తెలిపారు.ఇందులో 18మందికి ఒక్కొక్కరికి రూ.5 వేలు, ఇద్దరికి రూ.1500 చొప్పున రూ.93 వేలు జరిమానా విధించినట్టు తెలిపారు. జిల్లాలో నెల వ్యవధిలో బహిరంగ ప్రదేశాల్లో మందు తాగి హల్‌చల్ చేస్తున్న 172 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్టు తెలిపారు.



బ్యారేజ్ గేట్లు తూట్లు!

నిర్వహణ లేదు.. నిర్లక్ష్యమే!



(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

బ్యారేజీ గేట్లు భద్రమేనా..? అంటే కాస్త ఆలోచించాల్సిందే.. ఎందుకంటే ఆ గేట్లను పట్టించుకునే ఎన్నో ఏళ్లయింది.. ప్రస్తుతం బ్యారేజీ పరిస్థితి చూస్తే.. కనీసం గ్రీజు పెట్టే నాథులు ఉండరు..ఎక్కడైనా ఇబ్బంది వస్తే తప్ప పట్టించుకోరు.ఎంతో ప్రాధాన్యత ఉన్న కాటన్ బ్యారేజీ నిర్లక్ష్యానికి గురైంది. రెండు నెలల కిందట తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయిన విషయం విదితమే.. అయినా ధవళేశ్వరం బ్యారేజీ గేట్లను పట్టించుకోరు.

10.5 లక్షల ఎకరాలకు నీరు..

గోదావరి జిల్లాలు ఇంత సస్యశ్యామలంగా ఉన్నాయంటే కారణం ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ కారణం.ఆ బ్యారేజీ మొదట 1852 లో నిర్మించారు.తర్వాత 1862-67 మధ్యలో కొద్దిగా ఎత్తు చేశారు. 1897-99లో సిమెంట్, కాంక్రీట్ నిర్మాణంతో 9 అంగుళాలు పెంచారు. 1936లో మూడు అడుగులు పెంచారు. 1970లో కొత్తగా బ్యారేజీ పనులు ఆరంభించి 1982లో పూర్తి చేశారు. దానికి కాటన్ బ్యారేజి అని పేరు పెట్టారు. బ్యారేజీ రాక ముందు గోదావరి నీరంతా సముద్రంలోకి పోయేది. పొలాలన్నీ బీళ్లుగా ఉండేవి. గోదావరిపై ధవళేశ్వరం విజ్జేశ్వరం మధ్య 7 కిలో మీటర్ల పొడవున బ్యారేజి నిర్మించడంతో లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వచ్చింది. దీంతో గోదావరి జిల్లాల కరువు తీరింది. ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో తూర్పుగోదా వరి, కాకి నాడ,అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని 10.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు బ్యారేజీ వల్లే సాగునీరందుతుంది. 2 కోట్ల మంది ప్రజల అవసరాలను తీరుస్తోంది. అయినా ధవళేశ్వరం బ్యారేజీని గత పాలకులు పట్టించుకోలేదు. దీంతో ముప్పు పొంచి ఉంది.

వరదొస్తే తట్టుకునేనా?

భద్రాచలం తర్వాత ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఎందు కంటే ఇక్కడి నుంచే అఖండ గోదావరి పాయలుగా ప్రవహిస్తుంది. ఎగువ ప్రాంతాల నుంచి ఎంత వరదొచ్చినా దిగువన ఈ బ్యారేజీని తాకి 175 గేట్ల ద్వారా అంబేడ్కర్ కోనసీమ జిల్లా గుండా సము ద్రంలోకి పోతుంది.ప్రతి ఏటా వేలాది క్యూసెక్కుల నీరు ఈ బ్యారేజి గుండా వెళుతుంది.ప్రతి ఏడాది లక్షలాది క్యూసెక్కుల వరద ఈ బ్యారేజీ నుంచి దిగువకు వెళుతోంది.

రూ.150 కోట్లతో ప్రతిపాదనలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బ్యారేజీని డ్యామ్ రిహేబిలిటేషన్ అండ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం (డ్రిప్)లో పెట్టారు.దీంతో ఇటీవల ధవళేశ్వరం ఇరిగేషన్ సర్కిల్ నుంచి ఓ అధికారి ఢిల్లీ వెళ్లి ప్రతిపాదనలు ఇచ్చివచ్చారు. కొద్ది నెలల్లోనే ఈ పథకానికి అనుమతి వచ్చే అవ కాశం ఉంది.మొత్తం రూ.150 కోట్లతో ప్రతిపా దనలు పంపారు. ఇందులో గేట్ల మరమ్మతులు, గేట్లు రీప్లేస్‌మెంట్ వంటి వాటికి రూ.110 కోట్లు అంచ నా వేశారు.ఎలక్ట్రికల్, కేబుల్, కంట్రోలు ప్యానల్‌కు సుమారు రూ.9.5 కోట్లు అంచనా వేశారు. రోడ్ల మరమ్మతులకు రూ.4 కోట్లు,సివిల్ వర్క్సుకు రూ.18 కోట్లు, భవన నిర్మాణానికి రూ.3 కోట్లు అంచనా వేశారు.పథకానికి త్వరగా ఆమో దం లభిస్తే బ్యారే జీకి పూర్వవైభవం వస్తుంది.

ఫస్ట్ వార్నింగ్ సుమారు 11 లక్షల క్యూసెక్కుల వరదకే బ్యారేజి వద్ద ఒత్తిడి పెరుగుతుంది. థర్డ్ వార్నింగ్ దాటిన సందర్భాల్లో ఏటిగట్ల కంటే బ్యా రేజీకే ఎక్కువ ప్రమాదం ఉంటుంది. బ్యారేజి ఏ మాత్రం దెబ్బతిన్నా ఏటిగట్లు కొట్టుకుపోయే ప్రమాదం ఉంది.అయినా గత ప్రభు త్వానికి కనీ స బాధ్యత లేకుండాపోయింది. గోదావరి బ్యారేజి,గోదావరి గట్లు, ఇరిగేషన్ భవనాలను పట్టించుకోలేదు.దీంతో బ్యారేజీ మనుగడకు ముప్పు దాపురించింది. బ్యారేజీనినిర్లక్ష్యం చేస్తే ఎంత నష్టం జరుగుతుందో అర్థం చేసుకోని స్థితిలో పాలకులుంటే పరిస్థితి ఏంటనేది ఆందోళన కలిగిస్తోంది.



గేట్లన్నీ మార్చాల్సిందే..

ధవళేశ్వరం నుంచి విజ్జేశ్వరం వరకూ 7 కిలో మీటర్ల పొడవునా ఈ బ్యారేజీకి 175 ఫ్లడ్ గేట్లు, 22 స్లూయిజ్‌లు కలసి మొత్తం 197 ఉన్నా యి. ఇప్పటికే చాలా గేట్లు నిర్వహణ కష్టమవు తోంది. ఆపరేట్ చేసే సమయంలో అవి మొరాయి స్తున్నాయి. ఢిల్లీలోని సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యుసీ) 2022లో స్వయంగా పరిశీలించి బ్యారేజీకి తక్షణం మరమ్మతులు చేయకపోతే సమస్య ఉత్పన్నమవుతుందని అప్పటి వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.కానీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు.ఈ ఏడాది జనవరి 11,12 తేదీల్లో ప్రపంచ బ్యాంక్ నిపుణుల బృందం బ్యారేజిని పరిశీలించి మొత్తం 117 గేట్లను మార్చి కొత్తవి అమర్చాలని సూచించింది. రూ.150 కోట్ల వరకూ నిధులిచ్చేందుకు ముందుకొచ్చింది. అయినా అప్పటి వైసీపీ ప్రభుత్వంలో కదలికలేదు. దీనిపై అధికా రులు ప్రతిపాదనలు సిద్ధం చేసినా గత పాలకులు పక్కన పెట్టేశారు.బ్యారేజీకి ఏదైనా అయితే ఉభయగోదావరి జిల్లాలు బీడువారతాయి. అయినా గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం లోనైనా కదలిక రావాలని ఉభయగోదా వరి జిల్లా ల ప్రజానీకం డిమాండ్ చేస్తున్నారు.

- కాటన్ బ్యారేజీపై చిన్నచూపు
- ఐదేళ్లూ పట్టించుకోని వైసీపీ
- 2022లో సీడబ్ల్యూసీ పరిశీలన
- ప్రపంచ బ్యాంక్ బృందం తనిఖీ
- 117 గేట్లు మార్చాలని సూచన
- రూ.150 కోట్లతో ప్రతిపాదనలు
- అయినా కదలని తీరు
- తరచూ గేట్లు మొరాయింపు
- పొంచి ఉన్న ముప్పు
- కూటమి చూడాలని డిమాండ్



వాడపల్లి ర్యాంపులో తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రశాంతి,ఆర్‌డీవో రాణి సుస్మిత

సాంకేతిక ఇబ్బందులు అధిగమించండి

- ఇసుక ఇబ్బందులు తీర్చండి
- అదనపు వసూళ్లపై చర్యలే
- కలెక్టర్ ప్రశాంతి హెచ్చరిక

రాజమహేంద్రవరం సిటీ/కొవ్వూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇసుక సరఫరాలో సాంకేతిక సమస్యలను అధిగమించాలని కలెక్టర్ ప్రశాంతి ఆదేశించారు. ఇసుక కష్టమని రీచ్‌ల్లో పరిస్థితిని, బుకింగ్ విధానంలో లోపాలను వివరిస్తూ ఆంధ్రజ్యోతి గురువారం ప్రచురించిన కథనంపై కలెక్టర్ స్పందించారు. కొవ్వూరు మండలం వాడపల్లి ఇసుక ర్యాంపును శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ర్యాంపులో రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు డిమాండ్‌కు సరిపడా ఇసుక తవ్వకాలు చేపట్టాలని బోట్స్‌మెన్ సొసైటీ నాయకులకు సూచించారు.ఆన్‌లైన్ లో ఇసుక బుక్‌చేసుకున్న వినియోగదారుల నుంచి అదనంగా డబ్బు వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బోట్స్‌మెన్ సొసైటీల పెండింగ్ బిల్లులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆన్‌లైన్‌లో బుకింగ్‌లో సాంకేతిక పరమైన సమస్యల వల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. వినియోగదారుడికి ఇసుక అందుబాటులో ఉంచాలన్నారు.సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ ప నులకు వినియోగించాలన్నారు. బోట్స్‌మె న్ సొసైటీలకు ఇసుక లోడింగ్ చార్జీల బిల్లులు వెంటనే చెల్లింపులు జరపాలన్నారు.

అప్పు చేసి లారీ కొని.. తీర్చలేక ఆత్మహత్య

గోపాలపురం,అక్టోబరు 18 : కష్టపడాలి..బాగా సంపాదించాలి..అదే ఆ యువకుడి లక్ష్యం.. అయితే అనుకున్నది కలిసిరాలేదు.. అప్పులు పెరిగాయి.. దీంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ కే.సతీష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. గోపా లపురం టీసీ కాలనీకి చెందిన షేక్ షకీర్(29) రెండు నెలల కిందట ఫైనాన్స్ ద్వారా మార్కెట్ లారీని కొనుగోలు చేశాడు. ఆ లారీ సక్రమంగా తిరగకపోవడంతో ఫైనాన్స్ కట్టలేకపోయేవాడు. మరో వైపు కుటుంబ బాధ్యత వెరసి బాగా నలిగిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక శుక్రవారం తన ఇంటి బెడ్‌రూమ్‌లోకి వెళ్లి లోపల తాళం వేసుకున్నాడు. కుటుంబీకులు కాసేపటికి గమనించి ఇంటి కిటికీ నుంచి చూడగా చీరకు వేలాడుతూ విగత జీవిగా కనిపించాడు. స్థానికుల సాయంతో కిందికి దించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

జీజీయూలో జనవరి 8 నుంచి ప్రపంచ తెలుగు మహాసభలు

రాజానగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషా ఔన్నత్యాన్ని దశ దిశలా మరింత చాటిచెప్పేలా ప్రపంచ తెలుగు మహాసభలను 2025 సంవత్సరంలో జనవరి 8,9,10 తేదీల్లో జీజీయూ ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు ఛాన్సలర్ కేవీవీ సత్యనారాయణరాజు(చైతన్యరాజు)శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా జీజీయూ ఏర్పాటు చేసిన సమావేశంలో ఏర్పాట్లుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

చివరికి వర్రీయే!

కోతలకు కష్టకాలమే!



(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఖరీఫ్ కోతలకు వరుణుడు ఆటంకంగా మారాడు. ధాన్యం తడిచిపోతుందనే ఆందోళనతో జిల్లా యంత్రాంగం వర్షాలు తగ్గే వరకూ కోతలు ఆపేయాలని సూచించిన సంగతి తెలిసిందే. రైతులు అదే చేస్తున్నారు. ఇటీవల ఒక తుపాన్ గండం తప్పింది.మళ్లీ 21న బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపాన్‌గా మారే అవకాశం ఉందని వాతా వరణ హెచ్చరించడంతో బెంబేలెత్తిపోతున్నారు. జిల్లాలో కూడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్న హెచ్చరికతో కోతలపై డైలమా నెలకొంది.జిల్లాలో మొత్తం 71,650 హెక్టార్లలో వరి కోత దశలో ఉంది. ఎక్కువగా సన్న రకాలే ఉన్నాయి.ఈసారి దిగుబడి కూడా బాగా ఉన్నట్టు అధికారులు లెక్కలు వేస్తున్నారు. ఎకరాకు రూ.35 నుంచి 40 బస్తాల దిగు బడి ఉండొచ్చని చెబుతున్నారు. 21వ తేదీన వచ్చే తుఫా న్ ప్రభావం లేకపోతే చాలా వరకూ రైతాంగం గట్టెక్కి నట్టే. భారీ వర్షాలు, గాలులు ఉంటే నష్టం తప్పదు. జిల్లాలో 5 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి ఉంటుందని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసింది. అందులో 2.30 లక్షల టన్నుల ధాన్యం సేకరణకు లక్ష్యం నిర్ణయించు కుంది.ఇటీవల రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కొవ్వూరు మండలంలో ఒక కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సరిగ్గా కోతలు ఆరంభించే సమయంలో వర్షాలు పడ్డాయి. అంతకు ముందే 480 హెక్టార్లలో కోతలు పూర్తి చేశారు. ఆ ధాన్యం కూడా అమ్మేసినట్టు చెబుతున్నారు.గత వైసీపీ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో కూడా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన సంగతి తెలిసింది. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు ఏమిల్లు దగ్గరైనా అమ్ము కునే లా నిర్ణయించింది. ఇప్పటికే 226 రైతు సేవా కేంద్రా ల్లో ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేసింది. ఆయా కేంద్రాల్లో ఏ-గ్రేడ్ రకం ధాన్యం క్వింటా రూ.2320, సాధారణ రకం క్వింటా రూ.2,300లకు కొనుగోలు చేస్తున్నారు.

- తుఫాన్ హెచ్చరికలతో బెంబేలు
- మరో వైపు అక్కడక్కడా వానలు
- ముందుకు సాగని కోతలు
- జిల్లాలో 71,650 హెక్టార్లలో సాగు
- 5 లక్షల టన్నుల దిగుబడి
- 2.30 లక్షల టన్నులే సేకరణ
- 226 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు

నల్లజర్లలో కొనుగోలు కేంద్రాలేవీ!

నల్లజర్ల,అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నల్లజర్ల మండలంలో ఇప్పటి వరకూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరుచుకోలేదు. తుఫాన్ హెచ్చరికలతో రైతులు లబోదిబోమంటున్నారు. మెట్ట మండలాల్లో ఇప్పటికే ధాన్యం మాసూళ్ల చేసి.. రబీ పంటగా దాళ్వా మొక్కజొన్న వేసేందుకు సిద్ధం అవుతున్నారు. అయితే ఇప్పటికీ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల జాడ కానరావడం లేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో చేసేది లేక రైతులు అయినకాడికి దళారులకే ధాన్యం విక్రయిస్తున్నారు.ఈ ఏడాది ధాన్యం కమన్ రకం 17 శాతం తేమశాతం ఉంటే బస్తా(75 కేజీలు)రూ.1725 కొనుగోలు చేస్తారని ప్రకటించారు.గ్రేడ్ ఏ రకం రూ.1740 కొనుగోలు చేస్తామన్నారు.అయితే కొనుగోలు కేంద్రాలు లేకపోవడం వల్ల రైతులు ధాన్యం ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారు. దళారులు సిండికేట్‌గా మారి మద్దతు ధరను తగ్గించి 75 కేజీల బస్తా రూ.1390 నుంచి రూ.1400 చెల్లిస్తున్నారు. దీంతో బస్తాకు రూ.325 కోల్పోతున్నారు. ఎకరానికి 35 బస్తాలు పండితే ఆ రైతు రూ.11,375 నష్టపోతున్నాడు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.



పెరవలిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి దుర్గేష్

వైసీపీ విధానాలతో ఖజానా ఖాళీ : దుర్గేష్

పెరవలి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గత పాలకుల తప్పుడు విధానాలు వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అయ్యిందని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెరవలి, కొత్తపల్లి, ఖండవల్లి శివారు గవర్లపాలెం, ముక్కామల,పి.వేమవరం, కడింపాడు, మల్లేశ్వరం, అన్నవరప్పాడు గ్రామాల్లో సిమెంటు రోడ్లకు శంకుస్థాపన చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రోడ్లపై ఎక్కడా తట్టమట్టి వేయలేదని విమర్శించారు. పెరవలి మండలంలో రూ.1.34 కోట్లతో 12 సీసీ రోడ్లు వేస్తున్నట్టు తెలిపారు. కొవ్వూరు డివిజన్‌లో 11ఆర్‌అండ్‌బీ రోడ్ల మరమ్మతుల నిమిత్తం టెండర్లు పిలిచామన్నారు. కొత్తపల్లి అగ్రహారంలో కాన్వాయ్ వెళ్లే పరిస్థితి లేకపోవడంతో కార్యకర్తల కోరిక మేరకు బుల్లెట్ డ్రైవ్ చేసుకుంటూ వెళ్లి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో అతికాల శ్రీను, పిప్పర రవి, బొడ్డు రామాంజనేయులు,సలాది కృష్ణమూర్తి, భద్రయ్య పాల్గొన్నారు.

టీడీపీ మీటింగ్‌కు నాయకులు

గోపాలపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం శాసనసభ పక్ష సమావేశం జరిగింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయా నాయకులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ఏర్పడ్డాక ఎదురైన సమస్యలు, పరిష్కారాలపై సుదీర్ఘంగా చర్చించినట్టు సమాచారం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి ఎమ్మెల్యేలు మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు తదితరులు హాజరయ్యారు.







నేడు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం

కొవ్వూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖ (ఐసీడీ ఎస్) ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీన బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఐసీడీ ఎస్ పీడీ డి.మమ్మీ తెలిపారు. కొవ్వూరు లిటరరీ క్లబ్ కళ్యాణ మండపంలో శనివారం ఉదయం 11గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ప్రాజెక్టు పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు సిబ్బంది పాల్గొనాలన్నారు.

రేపు జాతీయ బృందగాన పోటీలు

కొవ్వూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : భారత్ వికాస్ పరిషత్ ప్రాంతస్థాయి ఎన్‌జీ ఎస్‌సీ జాతీయ బృందగాన పోటీలు ఈనెల 20న కొవ్వూరు పరిమి రామారాయుడు రత్తమ్మ కళ్యాణ మండపంలో ఉదయం 9-30కు ప్రారంభమవుతాయని కొవ్వూరుశాఖ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ యల్లాప్రగడ తెలిపారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు.

తూతూ మంత్రంగా

రెవెన్యూ గ్రామసభలు

సమాచార లేమితో వెలవెల

రాజమహేంద్రవరం రూరల్, అక్టోబరు 18: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలు తూతూ మంత్రంగా నడుస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న భూహక్కు-భూసర్వే పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో కొందరు రైతులకు ఎక్కువ, మరికొందరికి తక్కువ భూమి నమోదు చేయడం, మ్యూటేషన్ వ్యవహారంలో సర్వేయర్ రిపోర్టులు లేకుండానే తహశీల్దార్ కార్యాలయానికి కనీసం దరఖాస్తు చేయకుండా మార్పులు చేయడం, ప్రభుత్వ స్థలాలను మార్చివేయడం వంటి సంఘటనలు జరిగాయి. ఇటువంటి సమసమస్యలను పరిష్కరించేందుకు గ్రామాల్లో రెవెన్యూ సభలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. అయితే గ్రామసభలు నిర్వహిస్తున్న విషయం గ్రామస్థులకు తెలియడం లేదు. హుకుంపేటలో శుక్రవారం నిర్వహించిన సభకు ఇన్‌చార్జి తహశీల్దార్ రమ్య విచ్చేసి ఆమె మాట్లాడారు. రీసర్వేలో రైతుల భూసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తోందని చెప్పారు. అయితే ఆ సభకు పంచాయతీ సిబ్బంది, వేళ్ల మీద లెక్కవేసే నాయకులు తప్ప అసలు రైతులు హాజరు కాలేదు. గ్రామ సభల విషయం తమకు తెలియదని పలువురు రైతలు బాహాటంగా చెబుతున్నారు. సభల విషయం గురువారం రాత్రి తమకు తెలిసిందని వీఆర్వోలు చెబుతున్నారు. ఏదేమైనా కనీసం రెండు రోజుల ముందు అయినా సంబంధిత అధికారులు గ్రామంలో దండోరా వేయిస్తే, తమ సమస్యలను అధికారులకు చెప్పుకోనేందుకు వీలుపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. హుకుంపేటలో నిర్వహించిన రెవెన్యూ సభలో మ్యూటేషన్ , పాసుపుస్తకాలు మంజూరు, విస్తీర్ణం తదితర సమస్యలపై 17 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు.

'భూ సమస్యలు పరిష్కరిస్తాం'

నల్లజర్ల,అక్టోబరు 18 :భూములు రిసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారమే రెవెన్యూ గ్రామ సభల లక్ష్యమని తహశీల్దార్ శాంతిప్రియ అన్నారు. మండలంలోని పడమరచోడవరలో శుక్రవారం తొలి గ్రామసభ ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రైతులు భూ సమస్యలను ఈ సదస్సుల దృష్టికి తీసుకొచ్చి నివేదిస్తే వాటిని పరిశీలించి పరిష్కరించడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. రెవెన్యూ గ్రామ సభ ద్వారా వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు 10మంది రైతులు తమ భూముల విస్తీర్ణం తక్కువగా ఉన్నట్లు అర్జీలు అందించారు.అదే విధంగా 19న సంజీవపురం, 24, 25 తేదీల్లో చీపురుగూడెం, 28, 29 తేదీల్లో మారెళ్లమూడి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

అస్సాగో పరిశ్రమకు వ్యతిరేకంగా...


22 నుంచి సామూహిక నిరవధిక దీక్ష

కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట ఇన్‌చార్జి శివగణేష్

గోకవరం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి గ్రామంలో నిర్మించిన అస్సాగో ఇథనాల్ ఆల్కాహాల్ జల, వాయు, శబ్ద కాలుష్య కారక పరిశ్రమ నిర్వహణకు వ్యతిరేకంగా గ్రామంలో ఈనెల 22 నుంచి సామూహిక నిరవధిక దీక్ష చేసేందుకు తాను సిద్ధపడినట్లు కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియో జకవర్గ ఇన్‌చార్జి మరోతి శివగణేష్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇథనాల్ పరిశ్రమను ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామాలను ఆన్ని, జనావాసాల మధ్యలో నిర్మించారన్నారు. పరిశ్రమ నిర్వహణ ప్రారంభం నుంచి పిల్లలు, వృద్ధులు, గర్భిణులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన చెందారు. పరిశ్రమ నుంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని, 20రోజుల్లో ఈ వ్యవహారాన్ని చక్కబెడతామని యాజమాన్యం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను కోరిన గడువు పూర్తయినప్పటికీ సమస్యకు పరిష్కారం చూపలేకపోయారన్నారు. ఈ నేపథ్యంలో పరిశ్రమను మూసేయాలని కోరుతూ ఈనెల 22న దీక్ష చేపట్టనున్నట్లు శివగణేష్ చెప్పారు.

మోటార్‌సైకిల్ అదుపుతప్పి

ఒకరికి గాయాలు



దేవరపల్లి, అక్టోబరు 18: ప్రమాదవశాత్తూ మోటార్ సైకిల్ అదుపుతప్పి వ్యక్తికి గాయాలైన సంఘటన దేవరపల్లి అయ్యప్ప స్వామి గుడి సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ధార విజయ రాజు కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ధార విజయరాజు రాజ మహేంద్రవరం నుంచి మోటార్ సైకిల్‌పై తిరిగి స్వగ్రామం వస్తుండగా దేవరపల్లి సమీపంలో మోటార్ సైకిల్ అదుపుతప్పి పడిపోవడంతో ధార విజయరాజుకు తలకు తీవ్ర గాయమైంది. అతడిని సమీపంలో ఉ న్న ట్యాక్సీ స్టాండ్ డ్రైవర్లు దేవరపల్లి పీహె చ్‌సీకి తీసుకురాగా ప్రథమ చికిత్స అందించి అనంతరం మెరుగైన వైద్యంకోసం 108 వాహనంలో రాజమహేంద్రవరం ప్రైవే టు ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

రీ సర్వేలో సమస్యలుంటే పరిష్కరించుకోవాలి : కలెక్టర్

చిడిపి సభలో ఫిర్యాదుల స్వీకరణ



దొండపూడిలో ఫిర్యాదు స్వీకరిస్తున్న తహశీల్దార్



కొవ్వూరు మండలం చిడిపి గ్రామసభలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

కొవ్వూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలో శుక్రవారం రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతుల స్వీకరణ గ్రామసభను నిర్వహించారు. 18ఫిర్యాదులు స్వీకరించారు. రీసర్వేలో జరిగిన తప్పులను సర్పంచ్ పాలడుగుల లక్ష్మణ రావు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామ కంఠంలో 22ఏ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు. సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్ దుర్గాప్రసాద్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే జరిగిన గ్రామాల్లో రైతులు రాత పూర్వకంగా తెలియజేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వీఆర్వోలు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. ఆర్డీవో రాణి సుస్మిత, మండల సర్వేయర్ వి.కృష్ణకుమార్, నజీమ్, కార్యదర్శి రామకృష్ణ, వీఆర్వో బంగారుబాబు రైతులు పాల్గొన్నారు.

గోపాలపురం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామ సభలు దోహదపడతాయని తహసీల్దార్ కె.అజయ్‌బాబు అన్నారు. మండలంలోని దొండపూడి గ్రామంలో గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రీ సర్వేలో తలెత్తిన పలు సమస్యలపై ఫిర్యాదు రూపంలో అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన రీ సర్వేల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రతీ సమస్యను ఫిర్యాదు రూపంలో గ్రామసభలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో రిసర్వే డీటీ సాంబశివరావు, మండల సర్వేయర్ తులసి, వీఆర్వో కాశీం, రైతులు పాల్గొన్నారు.

రీ సర్వేకు వినతులు సమర్పించండి

తాళ్లపూడి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రీ సర్వే సమయంలో ఏమైనా పొరపాట్లు జరిగినట్లు భావిస్తే దరఖాస్తు పూర్వకంగా సచివాలయం ద్వారా కానీ రెవెన్యూ సిబ్బంది ద్వారా కానీ వినతులు సమర్పించాలని తాళ్లపూడి మండల తహసీల్దార్ రవీంద్రనాద్ తెలిపారు. తాడిపూడి పంచాయతీ ఆవరణలో రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. డి.టి. భారతి మాట్లాడుతూ గతంలో కొన్ని ఫిర్యాదులు స్వీకరించామని, పరిష్కారం కాని సమస్యలు మరలా పరిశీలిస్తామన్నారు. అవసరమైనచోట్ల డ్రోన్‌లో సర్వే చేస్తామన్నారు. భూమి కొలతలు, తేడాలు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి, వీఆర్వో లీల, రైతులు పాల్గొన్నారు.



దేవరపల్లిలో తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

దేవరపల్లి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యలు పరిష్కారానికి గ్రామ రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయని తహసీల్దార్ కె. రాజ్యలక్ష్మి అన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నంలో గల గొల్లగూడెంలో గ్రామ రెవెన్యూసభ శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజ్య లక్ష్మి మాట్లాడుతూ రీ సర్వే భూమి సమస్యల పరిష్కారం కోసం రైతులు రెవెన్యూ సదస్సులో నమోదు చేసుకోవాలని రీ సర్వేకు సం బంధించిన నలుగురు రెవెన్యూకు సం బంధించి రెండు దరఖాస్తులు వచ్చాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో

నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించిన జడ్జి రామకృష్ణ

నిడదవోలు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తూ నాణ్య మైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రామకృష్ణ అన్నారు. గురువారంరాత్రి మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిడదవోలు మండలం సమిశ్ర గూడెం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి. రామకృష్ణ విద్యార్థినీలతో మాట్లాడుతూ హాస్టల్ లోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో మంచి ఉత్తీర్ణత సాధిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. వసతి గృహంలో అం దుతున్న సదుపాయాలపై విద్యార్థినీలతో ఆరా తీశారు. అనంతరం ఆయన హాస్టల్‌ను పరిశీలించారు. ఆయన వెంట న్యాయ వాదులు ఎస్‌కె జమీలా, ఏఎస్ విశ్వనాధ్, ఎ.సతీష్ కుమార్, ప్రసన్న తదితరులు ఉన్నారు.



సమిశ్రగూడెంలో వసతిగృహం విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రామకృష్ణ



పొగాకు బోర్డులో ప్రత్యామ్నయ పంటలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏరువాక శాస్త్రవేత్త శ్రీనివాస్

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

ఏరువాక శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్

గోపాలపురం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి సారించాలని ఏరువాక శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ అన్నారు. స్థానిక పొగాకు బోర్డు వేలం నిర్వహణ కేంద్రంలో ప్రత్యామ్నాయ పంటలు, పంట మార్పిడి విధానంపై రైతులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు అధిక లాభాలు ఆశించి ప్రస్తుతం ఉన్న దీర్ఘకాలిక పంటలైన జీడీ, మామిడి, ఆయిల్ పామ్, నిమ్మ, తదితర పం టలను తొలగిస్తున్నారని అన్నారు. ఈ విధానంతో రైతులు రా నున్న రోజుల్లో అనేక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. నిలకడగా ఆదాయాన్ని ఇచ్చే దీర్ఘకాలిక పంటలతో రైతులకు లాభం చేకూరుతుందన్నారు. పొగాకు పంటపై ఉన్న మక్కువతో రైతులు ఉన్న దీర్ఘకాలిక పంటల తోటలు తొలగించి లేనిపోని ఇబ్బందులు కొనితెచ్చుకుంటున్నారని అన్నారు. భూమి ఎల్లప్పుడు పచ్చదనంతో ఉండాలంటే పంట మార్పిడి, పంట సేద్యం ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో పొగాకుబోర్డు ఆర్ఎం డీఎల్‌కే ప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారిని రామలక్ష్మి, రాజమండ్రి ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ సీహెచ్ వెంకట నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు

కొవ్వూరు, చాగల్లు విద్యార్థుల ఎంపిక



రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన కొవ్వూరు విద్యార్థులు, కలవలపల్లి హైస్కూల్ విద్యార్థినులతో పాఠశాల ఉపాధ్యాయులు

కొవ్వూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు కొవ్వూరు గవర్నమెంటు హైస్కూల్ విద్యార్థులు ఎంపి కైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.శ్యామ్సన్ తెలిపారు. ఈనెల 17న ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియంలో ఎస్‌జీఎఫ్ 14, 17 సంవత్సరాలలోపు బాలబాలికల వాలీబాల్ పోటీలలో కొవ్వూరు గవర్నమెంటు హైస్కూ ల్ విద్యార్థులు యు.ప్రవీణ్, కె.మంజుల, వై.ప్రమీలలు ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. ముగ్గురు విద్యార్థులు ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లా తరపున త్వర లో జరుగనున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. విద్యార్థులతోపాటు, శిక్షణను అందించిన పాఠశాల పీఈటీ ఎస్.భాస్కర్‌ను శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు కూచిపూడి దుర్గ అభినందించారు.

చాగల్లు: మండలంలోని కలవలపల్లి హైస్కూల్ విద్యార్థులు వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో ప్రతిభను కనపరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఏలూరు ఏఎస్ఆర్ స్టేడియంలో గురువారం జరిగిన ఎంపిక పోటీల్లో పాల్గొన్న పంతకాని లాస్య (8వత తరగతి) కానుబోయిన తేజ, తాడేపల్లి వెన్నెల (9వ తరగతి) విజేతలుగా నిలిచారు. వీరు నవంబరులో విజయనగరంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఈసందర్భంగా విజేతలను ప్రధానోపాధ్యాయుడు జే.శ్రీనివాసరావు, కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయుడు కొయ్య గంగాధరరావులు క్రీడాకారులను అభినందించారు. పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు, గ్రామపెద్ద లు విజేతలను అభినందించారు. చాగల్లు హైస్కూల్ విద్యార్థిని వి.లలిత పాల్గొని రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైంది. విజేతను ప్రధానోపాధ్యాయుడు పి.వీర్రాజు, పీడీ విజయలక్ష్మి అభినందించారు.

సభ్యత్వ నమోదులో తూర్పుది

రాష్ట్రంలో 4వ స్థానం

- రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిన వైసీపీ ప్రభుత్వం
- బీజేపీ సభ్యత్వాల రివ్యూలో ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేయబడిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందే శ్వరి మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ సభ్యత్వ నమోదుపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. సభ్యత్వాల నమోదులో తూర్పుగోదావరి జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉందని, కార్యకర్తల కష్టం, వారి కృషి ఫలితంగానే ఇది సాధ్యమైందన్నారు. ఆర్థికంగా కుదేలైన రాష్ట్రాన్ని అన్ని విధాలా ఆదుకోవడానికి కేంద్రం తన వంతు సహకారం అందిస్తున్నదన్నారు. ఇందులో భాగంగా సెంట్రల్ ట్యాక్సు వసూళ్లలో రాష్ట్ర వాటా 42 శాతంలో రెండు నెలలకు కలిపి 7,800 కోట్లు అందించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో మౌలిక సదుపాయాల మెరుగుపర్చడానికి కేంద్రం రాష్ట్రానికి 4 వేల కోట్లకు పైగా నిధులు ఇచ్చిందన్నారు. సీఎం చంద్రబాబు ఇటీవల పల్లెల్లో రోడ్ల మరమ్మతులకు రూ.700 కోట్లు పైగా నిధులు మంజూరు చేశారని, కేంద్రం తోడ్పాటుతోనే ఇది సాధ్యమైందన్నారు. వీటితోపాటు అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.12,500 కోట్లు కేటాయించిందన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పోలవరం ఆగిపోయిందని, డయాఫ్రం వాల్ కూడా దెబ్బతిందన్నారు. దీంతో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.15 వేల కోట్లు కేటాయించడమే కాకుండా, దెబ్బతిన్న డయాఫ్రంవాల్ నిర్మాణం కోసం మరో రూ.900 కోట్లు ఇస్తామని కేంద్రం చెప్పడం జరిగిందన్నారు. విశాఖ రైల్వే జోన్ నిర్మాణం త్వరలోనే జరుగుతుందని, ఎయిర్‌పోర్టు విస్తరణ, రాజమహేంద్రవరం ఈస్ట్ రైల్వేస్టేషన్ అభివృద్ధి, అనపర్తి కెనాల్‌రోడ్డు నేషనల్ హైవేగా డిక్లేర్ చేయించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తారనే మాట కాకుండా, దాన్ని లాభాల్లోకి ఎలా తీసుకురావాలనేదానిపై కేంద్రం దృష్టిపెట్టిందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటికే లక్షకు పైగా సభ్యత్వాలు దాటాయని, సభ్యత్వ నమోదుకు ఇంకా సమయం ఉన్నందున సభ్యత్వాలు పెరిగే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. బీజేపీ రాష్ట్ర ఇన్‌చార్జి సిద్ధార్థనాథ్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే 17 లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయని, తెలంగాణ కంటే బెటర్‌గా ఇక్కడ సభ్యత్వనమోదు జరుగుతున్నదన్నారు. దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా సభ్యత్వాల నమోదు లక్ష్యాన్ని సాధిస్తామని అన్నారు. ఈ సమావేశంలో అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, నాయకులు కోడూరి లక్ష్మీనారాయణ, హారిక, కురగంటి సతీష్, అడబాల రామకృష్ణారావు, ఎనుముల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

'సనాతన ధర్మం కాపాడుకుందాం'



భక్తులకు వస్త్రాలు అందిస్తున్న శ్యాం ప్రసాద్ ముఖర్జీ

నల్లజర్ల,అక్టోబరు 18 :సనాతన ధర్మం కాపాడుకుందామని విశ్వ హిందు పరిషత్ ఆల్ ఇండియా లీగల్ సెల్ కమిటీ సభ్యులు జీ.శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. శుక్రవారం నల్లజర్ల మండలం ముసుళ్ళకుంటలో వివిధ మతాల నుంచి వచ్చిన ఆరు కుటుంబాలకు నూతన వస్త్రాలు, భగవద్గీత,గంగాజలం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషి చేసి,నగర సంకీర్తన చేయ్యాలన్నారు.హిందు ధర్మంలోనికి అనేక మందిని ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ,గో రక్షక కార్యదర్శి సుబ్బారాయుడు,కందుల రవి,వెంకటరత్నం,నాగమణి, వెంకట్ యస్ రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

దేవరపల్లి, అక్టోబరు 18: దేవరపల్లిలో విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలో చెట్లుకొమ్మలు తొలగించటం, ఏబీసీ స్విచ్‌లు ఏర్పాటుచేసినట్లు దేవరపల్లి విద్యుత్‌శాఖ ఏఈ చిలకా వెంకట్రావు తెలిపారు. ప్రతీ శుక్రవారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ స రఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు.

నాణ్యమైన ఆహారం తీసుకోవాలి

సదస్సులో జిల్లా ఆహార భద్రత అధికారి రుక్కయ్య



సదస్సులో మాట్లాడుతున్న రుక్కయ్య

రాజమహేంద్రవరం సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతిఒక్కరు నాణ్యమైన ఆహారం తీసుకోవాలని జిల్లా ఆహార భద్రత అధికారి రుక్కయ్య అన్నారు. రాజమహేంద్రవరం ఎస్‌కేవీటీ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఆహార భద్రతపై జిల్లా ధరల నియంత్రణ కమిటీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు రుక్కయ్యతోపాటు ఆయన, లీగల్ అండ్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ శామ్యూల్‌రాజు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ దిలీప్‌కుమార్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. రుకయ్య మాట్లాడుతూ హోటల్స్‌లో ఆహారాన్ని వేయించే నూనె మూడుసార్లుకు మించి వాడకూడదన్నారు. టీపీసీ మీటర్‌లో 25శాతానికి మించి వస్తే కేసు నమోదు చేస్తామన్నారు. శామ్యూల్ రాజు మాట్లాడుతూ ఏదైనా వస్తువును కొనేటప్పుడు తయారీ తేదీ, గడువు చూసుకోవాలన్నారు. గడువు ముగిసిన ఆహారాన్ని కొనుగోలు చేసుకుని తినడంవల్ల దుష్ప్రభావాలు కలుగుతాయన్నారు. అనంతరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరు నాణ్యమైన ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలని, కొనేటప్పుడు వాటి లేబుల్స్‌పై తేదీలను గమనించుకుకోవాలన్నారు. విజిలెన్స్ కమిటీ సభ్యుడు ధర్నాలకోట వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో నాణ్యమైన ఆహారం తీసుకోవాలనే ప్రతిజ్ఞను చేయించారు. సదస్సులో ఇన్‌చార్జి హెచ్‌ఎం అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి'

సీతానగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని స్మాల్ ఇండస్ట్రీస్ డవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(సిడ్బీ) రీజనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీతానగరంలోని మండల మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవనంలో శిక్షణా కార్యక్రమాన్ని శ్రీనివాస్, లవ్లీహండ్, సెర్ప్ జిల్లా మేనేజర్ హేమంత్‌లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 230 మందికి రుణాలు ఇప్పించి, జీవనోపాధి, అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని ఆదాయం పెంచాలన్నారు. అందుకు గాను మండల ఏపీఎం, ఈసీ వీవోఏలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీ ఎం జిల్లా కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరిబాబు, వెంకట లక్ష్మి పాల్గొన్నారు

కడియం: స్థానిక ఎంపీ డీవో కార్యాలయంలో సెర్ప్ డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎం పీపీ వెలుగు బంటి ప్రసాద్ మాట్లాడుతూ కూట మి ప్రభుత్వంలో మహిళల అర్థికాభివృద్ధికి నిధు లు కేటాయించారన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ 30 శాతం సబ్సిడీపై డ్వాక్రా సంఘాలు పరిశ్రమలను ఏర్పాటు చేసుకోడానికి రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ అధికారి మాధవి మాట్లాడుతూ రుణాలు తీసుకున్న మహిళలు సకాలంలో చెల్లించాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం హేమంత్, ఏపీఎం బి.అప్పలకొండ, సీసీ నాగభూషణం, యూనియన్‌బ్యాంక్, కెనరాబ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల్లో చిక్కుకోకండి

రాజానగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత సమాజంలో రోజు రోజుకు పేట్రేగిపోతున్న సై బర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐడీ మంగళగిరి కార్యాలయం సీఐ డి.రాంబాబు చెప్పారు. గైట్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం నిర్వహించిన సైబర్ నేరాలపై అవగాహన, వర్క్‌షాప్‌లో ఆయన పలు సైబర్ నేరాలను వివరించి అలాంటివి నిరోధించడంలో తీసుకోవాల్సిన న జాగ్రత్తలను వివరించారు. సైబర్ నేరాల బారిన పడి వారు 1930 హెల్ప్ లైన్‌కు కాల్ చేయాలన్నారు.

'ఇసుకను అందుబాటులోకి తేవాలి'

రాజమహేంద్రవరం అర్బన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇసుకను అందుబాటులోకి తీసుకొచ్చి నిర్మాణ రంగంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం రాజమహేంద్రవరంలోని శ్యామలా సెంటర్‌లో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన విచ్చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచినా మార్కెట్‌లో ఉచిత ఇసుక కాదు కదా డబ్బులకు కూడా ఇసుక అందుబాటులో లేదన్నారు. రీచ్‌ల్లో ఇసుక గుట్టలు ఉన్నా కొనుగోలుదారులకు నో స్టాక్ బోర్డులు పెట్టడంతో కష్టాలు తప్పడంలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనూ పీజీ స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలి

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి వినతిపత్రం అందజేత

రాజమహేంద్రవరంఅర్బన్, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేట్ కళాశాలల్లో మాదిరిగానే ప్రభుత్వ కళాశాలల్లో కూడా పీజీసెట్‌తో సంబంధం లేకుండా స్పాట్ అడ్మిషన్లతో ప్రవేశాలు చేపట్టాలని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థులు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని కోరారు. ఈమేరకు శుక్రవారం ఎంపీ పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కలసి ఒక వినతిపత్రం అందజేశారు. పూర్వ విద్యార్థుల సంఘం సహ కార్యదర్శి అలికాని సత్య శివకుమార్ మాట్లాడుతూ స్పాట్ అడ్మిషన్ల ద్వారా ప్రవేశాలు కల్పించకపోతే అనాదిగా ఉన్న తెలుగు వంటి కోర్సులను ఎత్తివేసే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. దీని వల్ల ఆయా కోర్సులకు అస్తిత్వం ఉంటుందని, ప్రభుత్వానికి ఎలాంటి నష్టం ఉండదని అన్నారు. ప్రభుత్వం దీనిపై ఆలోచన చేసి విద్యాశాఖను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని, వైవిధ్యమైన శాస్త్రాలకు సంబంధించిన కోర్సులను కాపాడాలని ఆయన కోరారు.

శ్రద్ధాంజలి



మంచికి, మానత్వానికి మారుపేరుగా నిలిచి, అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలూ శ్రమించిన శ్రీమతి అబ్బూరి అన్నపూర్ణమ్మ గారి మరణానికి చింతిస్తూ... మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీమతి అబ్బూరి అన్నపూర్ణమ్మగారు
w/o (లేటు) అబ్బూరి సత్యనారాయణ
కలవలపల్లి, చాగల్లు మండలం

కుమారులు : అబ్బూరి నరసింహమూర్తి (లేటు) కోడళ్ళు : సుబ్బాయమ్మ
అబ్బూరి సీతారామాంజనేయులు రాజ్యలక్ష్మి
గ్రామ టి.డి.పి. ప్రెసిడెంట్,కలవలపల్లి
కుమార్తె : వీరుకొండ ప్రభావతి అల్లుడు : వెంకట్రావు

పెద్దకార్యం: ది.19.10.24 శనివారం, చాగల్లు మండలం, కలవలపల్లి గ్రామంలో మా స్వగృహమునందు జరుగును.